ప్రజాశక్తి

బుధవారం 22 ఫిబ్రవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గుంటూరులో నిర్వహించిన రెడ్‌బుక్‌డేలో మాట్లాడుతున్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్. పల్నాడు జిల్లా నరసరావుపేటలో రెడ్‌బుక్‌డేలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

మహాప్రస్థానం పఠనం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విస్తృతంగా అధ్యయనం - సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెడ్‌బుక్‌డే

శ్రీశ్రీ రచనలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పోరాట స్ఫూర్తిని రగల్చాలని పిలుపు

సమసమాజాన్ని కాంక్షించిన శ్రీశ్రీ : కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్

శ్రీశ్రీ చూపిన మరోప్రపంచాన్ని ఉద్యమకారులు, అభ్యుదయ కాముకులు మళ్లీ దర్శించారు. భూమార్గం పట్టించిన కవిత్వాన్ని పఠించి అందులోని భువన ఘోషను ఆవహనం చేసుకున్నారు. రెడ్‌బుక్‌డే సందర్భంగా మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మహప్రస్థానం పుస్తకాన్ని పఠించారు. వార్తలు లోపలి పేజీల్లో

వలసబాటలో బలైన బాల్యం

ఇంజెక్షన్ వికటించి బాలుడు దుర్మరణం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తల్లిదండ్రులతోపాటు వలసొచ్చిన బాలుడు ఇంజెక్షన్ వికటించి మృత్యువాత పడ్డాడు. మండలంలోని లక్కరాజుగార్లపాడులో చోటుచేసుకున్న ఘటనపై వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా అస్పరి మండలం కైరిప్పల గ్రామానికి చెందిన పలు కుటుంబాలు మిర్చి కోతల కోసం తమ పిల్లపాపలు సహా పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడుకు 10 రోజుల కిందట వలసొచ్చారు. వీరిలో బంతల పార్వతి, శేఖర్ దంపతులూ ఉన్నారు. వీరు తమతోపాటు 4వ తరగతి చదువుతున్న తమ కుమారుడు వీర వివేకానంద (10)నూ తీసుకొచ్చారు. అందరూ కలిసి రోజూ పనులకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేని వీరవివేకానందకు గత శనివారం జ్వరం రావడంతో స్థానిక ఆర్ఎంపి వైద్యుని వద్దకు 2లో

బాలుడు మృతదేహం

తగ్గిన మిర్చి ధరలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మిర్చి యార్డులో ధరలు మంగళవారం తగ్గాయి. వర్షాలకు తడసి నాణ్యత తక్కువగా ఉండటం వల్ల ధరలు తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. పూర్తిగా గ్రేడింగ్‌తో తీసువచ్చినా గతేడాది అన్ సీజన్‌లో వచ్చిన ధరలు రావడం లేదని రైతులు వాపోతున్నారు. గత వారం కంటే ఈ వారం కొన్ని రకాలకు క్వింటాళ్‌కు రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకు తగ్గాయి. స్పెషల్ వెరైటీల ధరలు బాగా తగ్గుముఖం పట్టాయి. నాన్ ఎసి స్పెషల్ వెరయిటీలు క్వింటాల్ కనిష్ట ధర రూ.7500, గరిష్ట ధర రూ.25 వేలుంది. మేలు రకాలైన తేజ క్వింటాలు కనిష్టం రూ.7,500, గరిష్టం రూ.20 వేలు, బాడిగ రకం కనిష్టం క్వింటాళ్ రూ.8 వేలు, గరిష్టం క్వింటాళ్ రూ.25 వేలు, దేవనూరు డీలక్సు కనిష్టం రూ.11 వేలు, గరిష్టం రూ.21,500 వేలు లభించాయి. గత నెలలో కనిష్ట ధర రూ.10 వేల వరకు పలకగా ప్రస్తుతం రూ.రెండు వేల వరకు వరకు తగ్గింది.

నాన్ ఎసి సాధారణ రకాలు క్వింటాళ్ కనిష్ట ధర రూ.8500, గరిష్ట ధర రూ.21,500 పలికింది. వీటి ధరలు కూడా రూ.వెయ్యినుంచి రూ.2 వేల వరకు తగ్గాయి. కొన్నిరకాలు నిలకడగా ఉన్నాయి. 334 రకం కనిష్ట ధర క్వింటాళ్ రూ.8,500, గరిష్ట ధర రూ.20,500 నెంబరు 5 రకం కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్టం రూ.20 వేలు, 273 రకం కనిష్టం రూ.11 వేలు, గరిష్టం రూ.18,500 వేలు, 341 రకం కనిష్టం రూ.9 వేలు, గరిష్టం రూ.21,500, 4884 రకం కనిష్టం రూ.14 వేలు, గరిష్టం రూ.17,500 ధరలు లభించాయని యార్డు అధికారులు చెప్పారు.

గతేడాది ఇదే సీజన్‌లో సగటు ధర రూ.15 వేల నుంచిరూ.16 వేలు ఉండగా ఈ ఏడాది రూ.17 వేల నుంచి 2లో

మాట్లాడుతున్న గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

నిబంధనలు పాటించే కాలేజీలకే అనుమతులు

ప్రైవేటు అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలల గుర్తింపుపై కలెక్టర్ సమీక్ష

అన్ని వసతులపైనా జిల్లా అధికారులు తనిఖీ చేయాలని ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రైవేటు అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలల అనుమతులకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సంబంధిత శాఖలు సరిగా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించేలా ఇంటర్మీడియట్ విద్య అధికారులు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా స్థాయి ప్రైవేటు అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల గుర్తింపు మంజూరు రికమండేషన్స్ సమన్వయ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో ప్రైవేటు అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు యాజమాన్యలు కల్పించాల్సిన వసతులపై విద్యాశాఖ 2022 డిసెంబరు 21న జీవో 192 జారీ చేసిందని చెప్పారు. అగ్నిమాపక శాఖ ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్, భవనం ప్లాన్, శానిటేషన్‌కు సంబంధించి పట్టణ ప్రాంతాల్లో మున్సిపాల్టీలు, గ్రామీణ 2లో

చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు సహకారం

ఆసక్తిగలవారు సంప్రదించండి : పల్నాడు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సుక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ వ్యక్తిగత, స్వయం సహాయక సంఘాలు, రైతు తయారీ దారుల సంఘాలు, రైతు సహకార సంఘాలు, నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చెప్పారు. ఈ అంశంపై కలెక్టరేట్‌లోని ఎస్ఆర్.శంకరన్ 2లో

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ శివశంకర్

తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, గ్రామ పెద్దలు, నాయకులు

ఉద్యమగడ్డలో విజ్ఞాన కేంద్రం హర్షణీయం

శంకుస్థాపనలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

వార్త మెయిన్‌లో

తగ్గిన మిర్చి ధరలు

(మొదటి పేజీ తరువాయి)

రూ.18 వేల మధ్యన వస్తుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలైనప్పటి నుంచి సగటున గరిష్టంగా రూ.18 వేలకు మించి ధర వస్తోంది. పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, బళ్లారి జిల్లాల నుంచి ఎక్కువగా మిర్చి గుంటూరు యార్డుకు వస్తోంది. యార్డులో క్రయ విక్రయాలు చురుగ్గా సాగుతున్నాయి. గత వారం కన్నా ఈ వారం కొన్ని వెరయిటీ ధరలు తగ్గగా మరికొన్ని వెరైటీల ధరలు నిలకడగా ఉన్నాయి. గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల నుంచి మొదటి విడత కోతల ద్వారా వచ్చిన మిర్చి ఇప్పటికే 10 రోజులుగా యార్డుకువస్తుంది. రాయలసీమ జిల్లాల నుంచి రెండో విడత కోతల ద్వారా వచ్చిన మిర్చి వస్తుంది.

తాజాగా వివిధ దేశాల నుంచి ఆర్డర్లు వస్తున్నా వ్యాపారులు ధరలు పెంచడం లేదు. దేశీయంగానూ ఇతర రాష్ట్రాల నుంచి ఆర్డర్లు ఆశాజనకంగా ఉన్నాయి. గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులు పెద్ద సంఖ్యలో గుంటూరు యార్డుకు వస్తున్నారు. కానీ కొన్ని వెరైటీలకే ధరలు వస్తున్నాయి. దేశీయ మార్కెట్‌కు డిమాండ్ ఉందని వ్యాపారులు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి ఆర్డర్లు వస్తున్నాయని, విదేశీ ఆర్డర్లు వస్తే ధరలు పెరుగతాయని వ్యాపారులు చెబుతున్నారు. త్వరలో చైనా, బంగ్లాదేశ్, వియాత్నం, సింగపూర్ అర్డర్లు వస్తాయని తెలుస్తోంది.

కాల్వలో ఇద్దరు యువకులు గల్లంతు

ప్రజాశక్తి - నకరికల్లు

కండ్లకుంట వద్దగల గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో దిగి ఇద్దరు యువకులు గల్లంతయిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు స్వర్ణ భారతి నగర్‌కు చెందిన ముస్తఫా షరీఫ్ (28), సిహెచ్. గోపి (21)లు గుంటూరు నుండి పావురాలను కొనడానికి నరసరావుపేట వచ్చారు. పావురాలు దొరకకపోవడంతో నరసరావుపేట చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కడ దొరుకుతాయో సమాచారం సేకరించి మధ్యాహ్నం కండ్లకుంట చేరుకున్నారు. గ్రామంలో తిరిగిన పావురాలు దొరకకపోవడంతో ద్విచక్ర వాహనాన్ని గుంటూరు బ్రాంచ్ కెనాల్ కట్టపై నిలిపి కల్లు సేవించి కాలువలో దిగడంతో గల్లంతయ్యారు. రాత్రి సుమారు 11 గంటల సమయంలో పోలీసులు, గ్రామస్తులు వెతుకులాట ప్రారంభించిన ఆచూకీ తెలియలేదు. ముస్తఫా షరీఫ్ తాపీ మేస్త్రి గాను, గోపి కప్ బోర్డ్ మేస్త్రి గాను పనిచేసుకుంటూ ఖాళీ సమయాలలో పావురాలను అమ్ముతుంటారని బంధువులు తెలిపారు.

ఎలుకల మందు తిని ఆత్మహత్య

ప్రజాశక్తి -తెనాలి

ఎలుకల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక చెంచుపేట అమరావతి ప్లాట్స్ చెందిన బండి అనిల్ (50) రేషన్ షాప్ వాహనంలో సహాయకుడిగా పనిచేస్తున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం ఎలుకల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు అతనిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి- తెనాలి

ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి టాటా ఏస్ వాహనం ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన జాన్ బనియన్, భాను ప్రియ దంపతులు మంగళవారం రూరల్ గ్రామం పెదరావూరు వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో జగ్గడిగుంటపాలెం వంతెన వద్ద వెనుక నుంచి వస్తున్న టాటా ఏస్ వాహనం వారి వాహనాన్ని ఢీకొంది. స్థానికులు స్పందించి 108 అంబులెన్స్ ద్వారా వారిని తెనాలి జిజిహెచ్‌కు తరలించగా, మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజా చైతన్యంతోనే మాతృభాష పరిరక్షణ

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

అమరావతిలోని పాఠశాలలోస్కూల్లో అ,ఆ ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

మాతృభాష తెలుగును కాపాడుకుందామని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పిలుపునిచ్చారు.జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 21న గుంటూరులోని కన్నా విద్యాసంస్థల హాలులో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య మాతృభాషలో జరగాలని కోరారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో 7150 భాషలు కొనసాగుతున్నాయని,10 వేల మంది ప్రజలకు మించి మాట్లాడే భాషలు 121 వున్నాయని అన్నారు. కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ మాతృభాషను మరువరాదని వేమన,సుమతీ శతకాలను చదవాలన్నారు.ప్రముఖ రచయిత, గాయకులు డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ మధుర గీతాలను ఆలపించారు. **గుంటూరు:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని స్థానిక బృందావన్ గార్డెన్స్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం, అన్నమయ్య కళావేదికపై జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పాల్గొని మాతృ భాష ప్రాధాన్యతపై ప్రసంగించారు. సాహితీ విమర్శకులు డాక్టర్ పి.వి.సుబ్బారావు, పద్యకవి, గాయకుడు ఈఊరి వెంకట రెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన 'మాతృభాష- ప్రాధాన్యత' వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వడ్లమన్నాటి నాగజ్యోతి నృత్య ప్రదర్శన అలరించింది. డాక్టర్ మైలవరపు లలిత కుమారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని, నానా పాల్గొన్నారు **అవగాహన ఆధ్వర్యంలో...** మాతృభాష తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పిఎస్.మూర్తి, రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి, సంగీత విధ్వాంసుడు పి.మొగిలి, సాహితీవేత్త ప్రసాదరావు, జమదగ్ని ప్రసంగించారు. **ప్రొన్నూరు రూరల్** :పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూలలో ఏజీఎం కే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు తెలుగు తల్లి, శ్రీకృష్ణదేవరాయలు, అన్నమయ్య, తెలుగు కవుల వేషధారణతో అలరించారు. ఈ చంప్స్ జడ్ సిఓ బి బేబీ రాణి, పాఠశాల ప్రిన్సిపాల్ జి శ్రావణ్ కుమార్‌లు మాతృభాష గురించి వివరించారు. **అమరావతి:** అమరావతి మండల కేంద్రం సరస్వతీ శిశు మందిరం స్కూల్లో మాతృదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో అ,ఆ అక్షరరూపంలో విద్యార్థులు దర్శనం ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల సిబ్బంది కోలా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలుగు అక్షర నీరాజన కార్యక్రమాన్ని నిర్వహించారు.**మునుగోడు హైస్కూల్లో** మండలంలోని మునుగోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాయంత్రం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హెచ్.ఎం డాక్టర్ ఎ.శ్రీనివాస రెడ్డి, పీ.సి చైర్మన్ ఎస్.కె.సలావుద్దీన్ లు పాల్గొన్నారు. **పెదనందిపాడు:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి సుభాషిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, ఘంటసాల చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర్ రెడ్డిపాల్గొని మాతృభాష గురించి వివరించారు. **యడ్లపాడు:** మండల కేంద్రమైన యడ్లపాడులోని శాఖా గ్రంథాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జివి అకాడమీ హైస్కూల్ హెచ్ఎం టి.నాగసౌజన్య హాజరయ్యారు. తెలుగు భాష కోసం గిడుగు రామ్మూర్తి పంతులు ఎనలేని కృషి చేశారని చెప్పారు.కె.సామ్రాజ్యం, సురేష్, అమరేశ్వరావులు ఉన్నారు. **చిలకలూరిపేట:** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (గార్డ్స్) సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ హాజరైయ్యారు. మాతృభాషా విశిష్టతపై సాహితీ విమర్శకులు డాక్టర్ పి.సుబ్బారావు మాట్లాడారు. బాల సాహితీవేత్త డాక్టర్ దార్ల బుజ్జిబాబు రాసిన 'అడవితల్లి తీర్పు' పిల్లల నవలను అవిష్కరించారు.అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు స్వాహా

ప్రజాశక్తి-తాడేపల్లి

యుజిసి పర్మిషన్ అండర్ ప్రాసెస్ పేరుతో విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు స్వాహా చేస్తున్నారని, సత్యసాయి జిల్లాలో ఉన్నది బెస్ట్ యూనివర్సిటీ కాదని వరస్ట్ యూనివర్సిటీ అని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు విమర్శించారు. మంగళవారం తాడేపల్లిలో ఉన్న ఎపి ఉన్నత విద్యా మండలి రాష్ట్ర కార్యాలయం ముందు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్, ఉపాధ్యక్షులు నాజర్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్లలో ఉన్న ప్రైవేటు బెస్ట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ యాజమాన్యం అధిక ఫీజుల వసలూ చేస్తూ విదార్థులను వేధింపులకు గురిచేస్తుందని మండిపడ్డారు. వీరి వేధింపుల తాళలేక నాల్గో సంవత్సరం విద్యార్థి మనోహర్ ఇటీవల ఆత్మహత్యకు ప్పాలడ్డాడని తెలిపారు. అగ్రికల్చర్ ప్యాకెజీ రూ.4 లక్షలను రూ.9 లక్షలకు పెంచి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ మేరకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సుధీర్, జగదీష్, రంజిత్, అభిషేక్, యూనవర్సిటీ విద్యార్థి అమృతరాజు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించే కాలేజీలకే అనుమతులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో పంచాయితీ అధికారులు, ట్రాఫిక్‌కు సంబంధించి పోలీస్ శాఖ, భవనం సామర్థ్యంపై ఆర్అండ్‌బి శాఖ ఎన్ఓసీలు, సర్టిఫికెట్లు అందించాల్సి ఉందని అన్నారు. ఉత్తర్వుల్లోని మార్గదర్శకాలను కచ్చితంగా పాటించిన వారికే అనుమతుల రెన్యూవల్‌కు రికమండ్ చేయాలన్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇప్పటికే 112 ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యలు అనుమతుల రెన్యూవల్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య అధికారుల సమన్వయంతో సంబంధిత శాఖల అధికారులు బృందంగా ఏర్పడి ప్రత్యేక డ్రైవ్ ద్వారా తనిఖీలు చేపట్టాలని, జిల్లా స్థాయి అధికారులే తనిఖీలు చేయాలని, వాస్తవ పరిస్థితులపై కచ్చితమైన నివేదిక అందించాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు, ఇంటర్మీడియట్ ఆర్ఐఒ సునీత, సిరిపురం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ జీబీ మోహనరావు, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనరు వెంకటకృష్ణయ్య, ఆర్ఐ అడ్మిన్ రాఘవయ్య పాల్గొన్నారు.

వలసబాటలో బలైన బాల్యం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. ఆయన ఓ ఇంజెక్షన్ ఇవ్వగా రాత్రి వేళ వీరవివేకానంద వంటికి దద్దుర్లు వచ్చాయి. దీన్ని గమనించిన తల్లిదండ్రులు ఆందోళనకు గురై గత ఆదివారం ఉదయం సత్తెనపల్లిలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా గుంటూరుకు తీసుకెళ్లాలని అక్కడి వైద్యులు సూచించారు. దీంతో అదేరోజు గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇంజెక్షన్ వికటించిందని నిర్ధారించిన వైద్యులు వైద్యం మొదలుపెట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం వీరవివేకానంద మృత్యువాత పడ్డాడు. మృతదేహాన్ని సత్తెనపల్లికి తీసుకొచ్చి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు అనంతరం సొంతూరుకు వెళ్లిపోయారు.

చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు సహకారం

(మొదటి పేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటుపై పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఇందుకు ప్రభుత్వాలు అందించే సహకారంపైనా వివరించారు. ఆసక్తి ఉన్నవారు నేరుగా లేదా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ అధికారులు, మెప్మా, లీడ్ బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు, 50 ఏళ్ల వరకు వయసు కలిగిన వారు అర్హులన్నారు. వ్యక్తి గతంగా పిఎంఎఫ్ఎంఇ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు కనీసం 8వ తరగతి వరకు చదివిన వారై ఉండాలని చెప్పారు. పూర్తి వివరాల కోసం పల్నాడు జిల్లా డిఆర్‌పి సల్మా (నరసరావుపేట), ఫోన్ : 9154851987, పిఎఫ్ఎంఎఫ్ అధికారి నీరజ (వినుకొండ) ఫోన్ : 9154851986కు సంప్రదించాలని సూచించారు.

యుటిఎఫ్ జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మాచర్ల: ఈ నెల 26వ తేదిన నర్సరావుపేటలో జరిగే ఉపాధ్యాయ ఫెడరేషన్ పల్నాడు జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎ నాసర్‌రెడ్డి, షేక్ ఆయేషాసుల్తానాలు కోరారు. జిల్లా కౌన్సిల్ సమావేశాల కరపత్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విడుదల చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ కార్యదర్శులు ఎ నాసర్‌రెడ్డి, షేక్ ఆయేషాసుల్తానాలు మాట్లాడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయలోకం సమస్యల పరిష్కారంకు యుటిఎఫ్ ఆవిరామంగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో నర్సరావుపేటలో ఈ నెల 26న కొత్త రఘురామయ్య కళాశాల ఆవరణలో(నాగటి నారాయణ ప్రాంగణం) పల్నాడు జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయని, సమావేశంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జెవికెస్ ప్రసాద్, వల్లి మాధవి, ఉపారాణి, పట్టాభి, ఎస్.వి.ఎస్ నాగరాజు, పిచ్చమ్మ, నాగలక్ష్మీ, కోటేశ్వరమ్మ, ప్రమీల, పిచ్చమ్మ, మేరి మంజుల, స్వామి ప్రసాదు, శాంతిభాయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

ప్రజాశక్తి - మాచర్ల : బుధవారం ఉదయం స్థానిక ఎస్.ఇ.బి పోలీసుస్టేషన్ ఆవరణలో పలు వాహనాలను వేలం వేస్తున్నట్లు సిఐ జివి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. నాటు సారాయి, తెలంగాణ మద్యం రవాణాలో పట్టుబడ్డ వాహనాలలో ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు పలు వాహనాలను ఎస్.ఇ.బి స్టేషన్ ఆవరణలో బుధవారం ఉదయం వేలం వేస్తామన్నారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గోనవలసిందిగా కోరారు.

వైభవంగా తెప్పోత్సవం

ప్రజాశక్తి-తెనాలి

మహాశివరాత్రి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం పెదకాకానిలోని గంగా భ్రమరాంబా సమేత శ్రీ మల్లిఖార్జునస్వామివార్ల తెప్పోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వేదికపై స్వామివార్లను అలకంరించారు. తె ప్పొత్సవంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే కిలారి వేంకటరోశయ్య పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను ఆలయ సహాయక కమిషనర్ ఎన్.శ్రీనివాసరెడ్డి స్వాగతించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, వసంతోత్సవం, అశ్వవాహనంపై గ్రామోత్సవం నిర్వహించామన్నారు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
గౌరవనీయులైన శ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి.నెం.48/2022

Between :
పాలడుగు శ్రీనివాసరావు ....వాది
వర్సెస్
1) కిలారు నాగేశ్వరరావు మరియు ఇతరులు ....ప్రతివాదులు

1) కిలారు నాగేశ్వరరావు S/o తెలియదు, నివాసము గీతాంజలి స్కూల్ వెనుక, రామాలయం బజార్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
2) గోనుగుంట్ల నాగమల్లేశ్వరి W/o దుర్గారావు, నివాసము 9వ లైన్, హనుమాన్‌నగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
3) వేజెండ్ల హరికృష్ణ S/o అంజయ్య, నివాసము ధర్మపురి కాలనీ, వినుకొండటౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
4) పుబ్బగిరి శ్రీనివాసరెడ్డి S/o సుబ్బారెడ్డి, నివాసము వినాయకుని గుడివెనుక, కొత్తపేట, దీపికా బ్యూటీ పార్లర్ దగ్గర, వినుకొండ టౌన్&మండలం, పల్నాడు జిల్లా.
5) వడితె ద్వాలిబాయి W/o వెంకటేశ్వర్లు నాయక్, నివాసము 9వ లైన్, హనుమాన్‌నగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
6) వట్టికొండ పూర్ణచంద్రరావు S/o తెలియదు, నివాసము ప్లాటు నెం. 407, ఓం శ్రీ శివసాయి అపార్టుమెంటు, మార్కాపురం రోడ్డు, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
7) చిందకూరి రాకేష్ S/o వెంకటేశ్వర్లు, నివాసము 3వ లైన్, సిద్దార్థ నగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
8) బొమ్మిశెట్టి అన్నపూర్ణ W/o లక్ష్మినారాయణ, నివాసము 3వ లైన్, సిద్దార్థనగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
9) రావులపల్లి రామబ్రహ్మం S/o తెలియదు, నివాసము గొర్రెపాడు గ్రామము, కూకట్లపల్లి పోస్టు, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా.
10) బేతపూడి హరిబాబు S/o తెలియదు, నివాసం వెల్లటూరు గ్రామం,బొల్లాపల్లి మండలం, పల్నాడు జిల్లా
11) ధూపాటి చిరంజీవి S/o సుబ్బయ్య, నివాసము గుంటి ఆంజనేయస్వామి బజార్, దబ్బా సెంటర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
12) చిట్టెంశెట్టి శ్యామల W/o కృష్ణ, నివాసము 1వ లైన్, అంబేద్కర్ కాలనీ, హోసన్న మందిరం దగ్గర, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
13) బత్తుల విజయలక్ష్మి రెడ్డి S/o సుధాకర్‌రెడ్డి, నివాసము 1వ లైన్, రెడ్డినగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
14) కందుకూరి సుబ్బాచారి S/o సుబ్బాచారి,నివాసం కొచ్చెర్ల గ్రామం, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా.
15) రౌతుల వీరభద్రాచారి S/o తెలియదు, నివాసం సంజయ్‌గాంధీనగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
16) షేక్ సుభాని S/o తెలియదు, నివాసము అవంతికా ఫ్యాషన్స్ ప్రక్కన, వెల్లటూరు రోడ్డు సర్కిల్ దగ్గర, కారంపూడి రోడ్డు, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
17) సుంకర విజయ్‌కుమార్ S/o సుందరాచారి, నివాసము హెచ్.పి. గ్యాస్ గోడౌన్ ప్రక్కన, యన్ఆర్‌టి రోడ్డు, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
18) ముద్రగడ నాగమణి W/o తెలియదు, నివాసము 9వ లైన్, హనుమాన్ నగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
19) బొద్దుచర్ల సుబ్రమణ్య చారి S/o తెలియదు, నివాసము శృంగారపు వనం, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
20) గోరి రామ్మూర్తి S/o తెలియదు, నివాసం ఐనవోలు గ్రామం, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
21) షేక్ ఖాసింభాషా S/o జిలాని, నివాసము 1వ లైన్, శ్రీనివాసనగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
22) పచ్చ వెంకటట్రావు S/o తెలియదు, నివాసము వంతెనబజార్, కొత్తపేట, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
23) కావూరి వీరబ్రహ్మం S/o తెలియదు, నివాసము 1వలైన్, రెడ్డినగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
24) షేక్ యం.డి. హనీఫ్ బాబు S/o ఆదంషఫీ, నివాసము గవర్నమెంటు హాస్పిటల్ వెనుకవైపున, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
25) మచ్చా లక్ష్మీ కాంతమ్మ W/o తెలియదు, నివాసము పాత రాములవారి గుడి ప్రక్కన, దబ్బాసెంటర్ లైన్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
26) షేక్ షాజహాన్ అలియాస్ ఏ.టి.యం. S/o హమీద్, నివాసము పెద్ద మసీదు లైన్, వాటర్ ప్లాంట్ దగ్గర, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.
27) పువ్వాడ నాగరాజు S/o తెలియదు, నివాసము 3వ లైన్, సిద్ధార్థ లైన్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.
28) తాళ్లూరి కృష్ణ చైతన్య S/o తెలియదు, నివాసము దబ్బా సెంటర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా. ..... రెస్పాండెంట్స్

సదరు పై నెంబరు దావాలోని పిటీషనరు తనను ఇన్సాల్‌వెంటుగా ప్రకటించమని ఇందలి ప్రతివాదులపై ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ఐ.పి. దావాలో చూపిన ప్రతివాదులు కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది. 03-03-2023వ తేదీన ఉ॥10-30ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోగలరు. లేని యెడల పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేది. 03-03-2023

కె. సీతారామాంజనేయులు,
వాది తరుపు న్యాయవాది,
నరసరావుపేట, **అరండల్‌పేట, నరసరావుపేట.**
తేది.22-02-2022 **సెల్. 9390511530**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్. 32/2021

బిట్వీన్: కరూర్ వైశ్యా బ్యాంక్(రి) గుజ్జనగుండ్ల బ్రాంచ్, గుంటూరు -వాది
ఎదిరి
జాన్‌బి.షేక్ మరియు వగైరాలు -ప్రతివాదులు
టు
డి1 జాన్‌బి షేక్ భర్త షేక్ మౌలాలి
డి2 షేక్ మౌలాలి తండ్రి షేక్ బడే సాహెబ్, ఇరువురి నివాసం డోర్ నెం. 11-2-86, వార్డ్ నెం.3. కుందులరోడ్, పట్టాభిపురం, గుంటూరు.

పై కోర్టులో పై నెంబరు దావాను బ్యాంక్ వారికి రావలసిన లోన్ బాకీ వసూలు నిమిత్తం ప్రతివాదులపై దావా దాఖలు చేసి కోర్టు ద్వారా 4 పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం ది. 9-3-2023 నకు వాయిదా వేసి ఉన్నరు. కావున ది.9-3-2023 ఉదయం 10.30 గంటలకు మీరు గాని మీ తరుపున లాయరు గారు గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును **ఇట్లు**

శ్రీమట్టుపల్లి వెంకటసుబ్బరావు
వాది తరపు న్యాయవాది
గుంటూరు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింటు అయిన పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, మాచర్ల పట్టణ నివాసి అయిన యిర్ల శ్రీకాంత్, తండ్రి గురవయ్య నుండి సమాచారం పొంది ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా....

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి ఉప్పు వెంకటరమణ, భర్త శ్రీనివాసరావు గారిదనిన్నీ, సదరు ఉప్పు వెంకటరమణ, భర్త శ్రీనివాసరావు ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని ఉప్పు శ్రీనివాసరావు, తండ్రి వెంకటేశ్వర్లు వలన ది. 30-10-2015వ తేదీన దఖలు పొంది దస్తావేజు నెంబర్ 4907/2015 గా మాచర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిష్టర్ కాబడినదనిన్నీ, అలాగే సదరు ఉప్పు శ్రీనివాసరావు, తండ్రి వెంకటేశ్వర్లు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని ఉప్పు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటస్వామి వలన ది. 01-51-2013వ తేదీన విక్రయ దస్తావేజు పొంది దస్తావేజు నెంబర్ 2222/2013గా మాచర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిష్టర్ కాబడినదనిన్నీ, సదరు ఉప్పు వెంకటేశ్వర్లు, తండ్రి వెంకటస్వామి ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని తమ్మిశెట్టి నాగేశ్వరరావు, తండ్రి సత్యం నుండి ది. 12-03-2001 విక్రయం పొంది దస్తావేజు నెంబర్ 1992001గా మాచర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిష్టర్ కాబడినదనిన్నీ, ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని ది. 21-07-1995వ తేదీన తమ్మిశెట్టి పుల్లమ్మ గారు పానకాలు చిట్టిబాబు, తండ్రి రాయుడు వగైరాల వల్ల విక్రయం పొంది దస్తావేజు నెంబర్ 854/1995గా మాచర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిష్టర్ కాబడిదనిన్నీ, అనంతరం సదరు తమ్మిశెట్టి పుల్లమ్మగారు చనిపోయినారనిన్నీ, అనంతరం ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని తమ్మిశెట్టి నాగేశ్వరరావు ఒక్కడే తమ్మిశెట్టి పుల్లమ్మకు ముఖ్య వారసుడని ఉప్పు వెంకటేశ్వర్లుకు విక్రయించియున్నారనిన్నీ, కానీ సదరు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారనిన్నీ, ప్రస్తుతం ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి ఉప్పు వెంకట రమణ, భర్త శ్రీనివాసరావు స్వాధీన అధీన అనుభవంలో వున్నదనిన్నీ, దరిమిలా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని నా క్లయింటు కొనుగోలు చేయాలని తలంచినారనిన్నీ, అందుకు ముందు ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైన ఎటువంటి అభ్యంతరాలు గానీ, ఏమైనా క్లెయిమ్‌లుగానీ ఉన్న యెడల నా క్లయింటుకుగానీ, లేదా నాకు స్వయంగా గానీ, 7 రోజుల లోపు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ తెలియ జేయవలసినదిగా తెలియపరచడమైనది. లేనిచో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎటువంటి అభ్యంతరాలు లేవనీ తలంచి సదరు ఆస్తి నిస్పేక్షితమైనదిగా భావించి సదరు నా క్లయింటు కొనుగోలు చేయుదురనిన్నీ, ఇందుమూలంగా తెలియపరచడమైనది.

Description of the schedule property

Palnadu District, Narasarao pet Registration District, Macherla Sub-Registrar Office, Macherla Mandal, Macherla Municipal limits, Macherla Grama D.No. 1046/A1 & 1033/C2- Near Door No. 14-1-187- which is an extent of Ac. 90 Sq. yards or 76.55 Sq. meters Vacant site bounded by :
East : Bazaar of 12-03 feet
South : Site Belongs to Venkateswarlu of 66-03 Feet,
West : Site Belongs to Bosu of 12-03 feet,
North : Site Belongs to Thalluri Janakamma of 66-03 Feet,
with in the above boundaries an extent of Ac. 90 Sq. yards or 76.55 Sq. meters vacant site.

తేది: 20-02-2023 **నల్లిబోయిన ఆంజనేయులు**
న్యాయవాది, సత్తెనపల్లి.
పల్నాడుజిల్లా.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 144/2020

బిట్వీన్ :
వడ్డవల్లి వెంకాయ్మ, W/o మధుసూదనరావు, హిందు, 61 సం॥లు, గృహిణి, R/o పిడుగురాళ్ళ పట్టణం ... వాది
మరియు
షేక్ ఇంద్ర, W/o షేక్ అల్లానబి, ముస్లిం, 33 సం॥రాలు, గృహిణి, R/o పెదబావి, పిల్లలగడ్డ, పిడుగురాళ్ళ పట్టణం .... ప్రతివాది

పై నెంబరు దావాను ప్లైంటు షెడ్యూలు ఆస్థిపై స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ కాంట్రాక్ట్ ది. 06-05-2019 కోరుతూ ప్రతివాది అయిన మీపై శ్రీయుత కోర్టులో దావా మరియు టెంపరరీ ఇన్‌జక్షన్ కోరుతూ ఐ.ఎ. నెం. 317/2020 దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు, నోటీసులు పంపిననూ నీవు తీసుకోనందు వలన పేపరు ద్వారా ప్రకటన వేయడమైనది. పై దావాలో మరియు ఐ.ఎ. నెం. 317/2020లో ది. 02-03-2023న ఉదయం 10-30 గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరు కావలసినదిగా తెలియపరచటమైనది. లేనిపక్షంలో పై వ్యవహారములు మీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

వాయిదా : 02-03-2023 **ఇట్లు**
షేక్ మౌలాలి,
వాది తరపు అద్వకేట్,

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
గౌరవనీయులైన శ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి.నెం.45/2022

Between :
నగరికంటి షేక్ గౌస్ ....వాది
వర్సెస్
1) కంచుమాటి తిరుపాలు మరియు ఇతరులు ....ప్రతివాదులు

1) కంచుమాటి తిరుపాలు S/o ఏడుకొండలు, నివాసము డోర్ నెం. 2-131, 4వ లైన్, రెడ్డినగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
2) మదమంచి ఏడుకొండలు S/o వెంకటేశ్వర్లు, నివాసము 2వ లైన్, విద్యానగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
3) మల్లెబోయిన సరోజిని W/o సుబ్బారావు, నివాసరము రంగనాయక గుడి దగ్గర, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
4) కొండమీద హనుమాయమ్మ W/o రామారావు, నివాసము పమిడిపాడు గ్రామము, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
5) తోట శ్రీను S/o శ్రీరాములు, నివాసము పమిడి పాడు గ్రామము, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
6) చింతా గంగయ్య S/o మహేశ్వరరావు, నివాసము తల్లిపిల్లల హాస్పిటల్ దగ్గర, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
7) ఉప్పు కృష్ణ S/o సిద్దయ్య, నివాసము యన్.యస్.పి.గ్రౌండ్, 3వ లైన్, విద్యానగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
8) వట్రం సీతారామయ్య S/o పుల్లయ్య, నివాసము యన్.యస్.పి.గ్రౌండ్, 3వ లైన్, విద్యానగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
9) పట్టా ఏడుకొండలు అలియాస్ పంతులు S/o బాలగురవయ్య, నివాసము ఆనందకుమార్ హాస్పిటల్ ప్రక్కన, కొత్తపేట, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
10) కొట్లూరు నాగయ్య S/o మల్లేశ్వరరావు, నివాసము కొత్తూరు గ్రామము, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
11) దాసరి శ్రీనివాసరావు S/o కోటేశ్వరరావు, నివాసము ఫైర్ స్టేషన్ దగ్గర, హనుమాన్ నగర్, వెల్లటూరు రోడ్డు, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
12) ఉప్పల నాగ లోకేష్ S/o రాంబాబు, నివాసము ముండ్లమూరు డొంక, మార్కాపురం రోడ్డు, మహాలక్ష్మమ్మ వీధి, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
13) పాత కోట రామకృష్ణారెడ్డి S/o వెంకటరెడ్డి, నివాసము రెడ్డినగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
14) పఠాన్ సుభాని S/o దూద్ నన్నే, నివాసము మొదీనా మసీదు దగ్గర, కానాల బజార్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
15) కంచర్ల శ్రీను S/o వెంకటేశ్వర్లు, నివాసము తల్లిపిల్లల హాస్పిటల్ దగ్గర, 2వ లైన్, కొత్తపేట, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.
16) గంగవరపు రవి కుమార్ S/o వెంకయ్య, నివాసము గవర్నమెంటు టీచర్, 5వ లైన్, విష్ణుకుండినగర్, వినుకొండ టౌన్ & మండలం, పల్నాడు జిల్లా. ..... రెస్పాండెంట్స్

సదరు పై నెంబరు దావాలోని పిటీషనరు తనను ఇన్సాల్‌వెంటుగా ప్రకటించమని ఇందలి ప్రతివాదులపై ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ఐ.పి. దావాలో చూపిన ప్రతివాదులు కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది. 03-03-2023వ తేదీన ఉ॥10-30ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోగలరు. లేని యెడల పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేది. 03-03-2023

కె. సీతారామాంజనేయులు,
వాది తరుపు న్యాయవాది
నరసరావుపేట, **అరండల్‌పేట, నరసరావుపేట.**
తేది.22-02-2022 **సెల్. 9390511530**

చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి

ప్రజాశక్తి -మంగళగిరి

చట్ట సభలల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు వెంటనే పార్లమెంట్లో ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో కమల మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలో దాగుడుమూతలు ఆడుతున్నాయని విమర్శించారు. 1996లో బిల్లు ప్రవేశపెట్టినప్పటికీ ఇంతవరకు ఆమోదం పొందలేదన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశన శంకర్రావు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు, ఓ బి సి రిజర్వేషన్ బిల్లు కూడా ఆమోదించాలని కోరారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, స్థానిక బీసీ సంక్షేమ సంఘం నాయకులు కే స్వాతి, కే శివరాం బాబాజీ, ఎం సత్యనారాయణ, ఉడత శ్రీనివాసరావు, టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

గుంటూరుజిల్లా, మంగళగిరి మండలం, (ప్రస్తుతం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో) కాజా, వెంకటరెడ్డిపాలెం గ్రామం నివాసి అయిన బండి వెంకటరెడ్డిగారి భార్య అయిన 1) బండి పద్మ గారున్నూ; గుంటూరుజిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం, నివాసి అయిన భీమవరపు రామిరెడ్డిగారి భార్య అయిన 2) భీమవరపు విమల కుమారి గారున్నూ; గుంటూరుజిల్లా, దుగ్గిరాల మండలం, వల్లభాపురం గ్రామం నివాసి అయిన కొండా శివరామిరెడ్డి గారి భార్య అయిన 3) కొండా మల్లేశ్వరి గార్ల ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్స్ అయిన 1 వారికీ అమ్మమ్మను 2, 3 వారలకు తల్లిగారు అయిన కాజా గ్రామ నివాసి సింహాద్రి నాగిరెడ్డి భార్యయైన సింహాద్రి సీతారావమ్మగారు ది. 21-02-2015 తేదీన SRO పెదకాకాని నందు ఒక వీలునామా రిజిస్ట్రార్ కాబడినది. సదరు వీలునామా రిజిస్ట్రర్ నెంబర్ BK III 16/2015 తేది : 21-02-2015న రిజిస్ట్రార్ కాబడినది. అయితే ఇటీవల నా క్లయింట్స్ యొక్క 1 వారికీ అమ్మమ్మను, 2,3 వారలకు తల్లిగారు అయిన సింహాద్రి సీతారావమ్మ ది. 24-02-2015వ తేదీన కాజా గ్రామంలో చనిపోయినారు.

నా క్లయింట్స్ యొక్క 1 వారికీ అమ్మమ్మను 2, 3 వారలకు తల్లిగారు చనిపోయినందున వీలునామాలో వ్రాసి రిజిస్ట్రార్ కాబడిన ఆస్థి నా క్లయింట్ సంక్రమించి తదాది నుండి నేటి వరకు సదరు స్థిరాస్తిని నా క్లయింట్స్ సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో నిర్వివాదముగా అనుభవించుచున్నారు. ఇట్టి స్థితిలో సదరు స్థిరాస్తికి సంబంధించిన నా క్లయింట్స్ వారి వారి పేర పట్టాదారు పాసుపుస్తకము మరియు టైటిల్‌డీడ్ పుస్తకము మరియు పొందు నిమిత్తం సంబంధిత అధికారి అయిన శ్రీ మంగళగిరి తహశీల్దార్ గారికి అర్జీ దాఖలు చేసుకొని యున్నాను.

నా క్లయింట్ బండి పద్మ 1వ పార్టీ వారికి చెందు ఆస్తి వివరములు

షెడ్యూలు :-
2వ అయిటం :- గుంటూరు డి. పెదకాకాని సబ్ డి. యిలాకా, కాజ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన కాజ గ్రామం తాలూకు డి.నెం. 289/సి, య.2-22 సెంట్లు శేరీ మెరక మింజుమలె నాకు హక్కు కలిగిన య. 0-20 సెంట్లు భూమిలో పడమర దరి 1/3వ వంతు య.0-06.2/3 సెంట్లు శేరీ మెరక భూమికి హద్దులు :-
తూర్పు : భీమవరపు విమలకుమారికి నా అనంతరం చెందజేసిన 'బి' షెడ్యూలు 2 అయిటం భూమికి హద్దు.
దక్షిణం: సింహాద్రి పాపిరెడ్డి గారి భూమి హద్దు
పడమర : రోడ్డు హద్దు.
ఉత్తరం : సర్కారు డొంక, సిమెంటు రోడ్డు హద్దు.
ఈ హద్దుల మధ్య య. 0-06-2/3 సెంట్లు లేక సరియగు హె. 0-026 ర్లు శేరీ మెరక భూమిని మాత్రం.
3వ అయిటం :- గుంటూరు డి. పెదకాకాని సబ్ డి. యిలాకా, కాజ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన కాజ గ్రామం తాలూకు డి.నెం. 500/సి, య.1-27 సెంట్లు శేరీ మెరక మింజుమలె నాకు హక్కు కలిగిన య. 0-25 సెంట్లు భూమిలో పడమర దరి 1/3వ వంతు య.0-08 1/3 సెంట్లు శేరీ మెరక భూమికి హద్దులు:-
తూర్పు : భీమవరపు విమలకుమారికి నా అనంతరం చెందజేసిన 'బి' షెడ్యూలు 3 అయిటం భూమికి హద్దు.
దక్షిణం: కమ్ములూరు కోటేశ్వరరావు గారి భూమి హద్దు
పడమర : కారుమూరి మాధవరెడ్డి గారి భూమి హద్దు
ఉత్తరం : సింహాద్రి రామిరెడ్డిగారి భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య య. 0-08 1/3 సెంట్లు లేక సరియగు హె. 0-033ర్లు శేరీ మెరక భూమిని మాత్రం.

నా క్లయింట్ భీమవరపు విమలకుమారి 2వ పార్టీ వారికి చెందు ఆస్తి వివరములు

2వ అయిటం :- గుంటూరు డి. పెదకాకాని సబ్ డి. యిలాకా, కాజ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన కాజ గ్రామం తాలూకు డి.నెం. 289/సి, య.2-22 సెంట్లు శేరీ మెరక మింజుమలె నాకు హక్కు కలిగిన య. 0-20 సెంట్లు భూమిలో మధ్య వరి 1/3వ వంతు య.0-06-2 సెంట్లు శేరీ మెరక భూమికి హద్దులు:-
తూర్పు : కొండా మల్లేశ్వరికి నా అనంతరం చెందజేసిన 'సి' షెడ్యూలు 2వ అయిటం భూమి హద్దు.
దక్షిణం: సింహాద్రి పాపిరెడ్డి గారి భూమి హద్దు
పడమర : బండి పద్మకు నా అనంతరం చెందజేసిన 'ఏ' షెడ్యూలు 2వ అయిటం భూమి హద్దు
ఉత్తరం : సర్కారు డొంక, సిమెంటు రోడ్డు హద్దు.
ఈ హద్దుల మధ్య య. 0-06-2/9 సెంట్లు లేక సరియగు హె. 0-026ర్లు శేరీ మెరక భూమిని మాత్రం.
3వ అయిటం :- గుంటూరు డి. పెదకాకాని సబ్ డి. యిలాకా, కాజ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన కాజ గ్రామం తాలూకు డి.నెం. 500/సి, య.1-27 సెంట్లు శేరీ మెరక మింజుమలె నాకు హక్కు కలిగిన య. 0-25 సెంట్లు భూమిలో మధ్య దరి 1/3వ వంతు య.0-08 సెంట్లు శేరీ మెరక భూమికి హద్దులు:-
తూర్పు : కొండా మల్లేశ్వరికి నా అనంతరం చెందజేసిన 'సి' షెడ్యూలు 3వ అయిటం భూమి హద్దు.
దక్షిణం: కమ్ములూరు కోటేశ్వరరావు గారి భూమి హద్దు
పడమర : బండి పద్మకు నా అనంతరం చెందజేసిన 'ఏ' షెడ్యూలు 3వ అయిటం భూమి హద్దు
ఉత్తరం : సింహాద్రి రామిరెడ్డిగారి భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య య. 0-08 1/3 సెంట్లు లేక సరియగు హె. 0-033ర్లు శేరీ మెరక భూమిని మాత్రం.

నా క్లయింట్ కొండా మల్లేశ్వరి 3 వ పార్టీ వారికి చెందు ఆస్తి వివరములు

2వ అయిటం :- గుంటూరు డి. పెదకాకాని సబ్ డి. యిలాకా, కాజ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన కాజ గ్రామం తాలూకు డి.నెం. 289/సి, య.2-22 సెంట్లు శేరీ మెరక మింజుమలె నాకు హక్కు కలిగిన య. 0-20 సెంట్లు భూమిలో తూర్పు దరి 1/3వ వంతు య.0-06-1/3 సెంట్లు శేరీ మెరక భూమికి హద్దులు:-
తూర్పు : సింహాద్రి పాపిరెడ్డి గారి భూమి హద్దు దక్షిణం : సింహాద్రి పాపిరెడ్డి గారి భూమి హద్దు
పడమర : భీమవరపు విమలకుమారికి నా అనంతరం చెందజేసిన 'బి' షెడ్యూలు 2 అయిటం భూమికి హద్దు.
ఉత్తరం : సర్కారు డొంక, సిమెంటు రోడ్డు హద్దు.
ఈ హద్దుల మధ్య య. 0-06 1/3 సెంట్లు లేక సరియగు హె. 0-026 ర్లు శేరీ మెరక భూమిని మాత్రం.
3వ అయిటం :- గుంటూరు డి. పెదకాకాని సబ్ డి. యిలాకా, కాజ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన కాజ గ్రామం తాలూకు డి.నెం. 500/సి, య.1-27 సెంట్లు శేరీ మెరక మింజుమలె నాకు హక్కు కలిగిన య. 0-25 సెంట్లు భూమిలో తూర్పు దరి 1/3వ వంతు య.0-08 1/3 సెంట్లు తేరీ మెరక భూమికి హద్దులు:-
తూర్పు : ఈదా పాములురెడ్డిగారి భూమి హద్దు
దక్షిణం: కమ్ములూరు కోటేశ్వరరావు గారి భూమి హద్దు
పడమర : భీమవరపు విమలకుమారికి నా అనంతరం చెందజేసిన 'బి' షెడ్యూలు 3 అయిటం భూమికి హద్దు.
ఉత్తరం : సింహాద్రి రామిరెడ్డిగారి భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య య. 0-08 1/3 సెంట్లు లేక సరియగు హె. 0-033ర్లు శేరీ మెరక భూమిని మాత్రం.

పై తెలిపిన నా క్లయింట్స్ యొక్క ఆస్తులను వారి వారి వాటాల జాబితాల ప్రకారం వారె పంటలు పండించుకొనుచున్నారు. సదరు ఆస్తులపై పేపరు ప్రకటన చేయటమైనది.

కావున పై తెలిపిన విషయమై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు గాని, ఆక్షేపణలుగాని, హక్కులుగాని వున్న యెడల 7 రోజులలోగా తగు ఆధారాలతో శ్రీ మంగళగిరి తహశీల్దార్ గారికి గాని, ఈ క్రింది అడ్రస్‌కు గాని తెలియజేయగలరు.

బుల్లా రమేష్‌బాబు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్, నోటరీ,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
డోర్ నెం. 5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరుజిల్లా.
మంగళగిరి **సెల్ : 93940 76578**
తేది: 21-02-2023

నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు

ఆర్‌జెడి, వీసిని తొలగించాలి

ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - దాచేపల్లి

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైసిపి బలపర్చిన వారికి మద్దతు తెలిపేందుకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాద్‌రెడ్డిని, విద్యాశాఖ ఆర్‌జెడి ప్రతాపరెడ్డిని విధుల నుండి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ), భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్‌ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన దాచేపల్లిలోని కారంపూడి రోడ్డు సెంటర్‌లో మంగళవారం నిరసన తెలిపారు. ఆర్‌జెడి, వీసీ ఇద్దరూ తమ విధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఎన్నికలు సజావుగా జరగాలంటే తప్పు చేసిన అధికారులను తొలగించి వారిపై విచారణ చేయాలని కోరారు. అనంతరం ఆర్‌జెడి ఫొటో ప్రతులను దమనం చేశారు. నిరసనలో డివైఎఫ్‌ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు కె.సాయికుమార్, నాయకులు సాయి, నరేంద్ర, రామయ్య, బషీర్, విక్రం పాల్గొన్నారు.

మరో రూ.15.90 కోట్ల ఇంటిపన్ను వసూలవ్వాలి : డిఎల్‌పిఒ

10వ తేదీ నాటికి నూరుశాతం పూర్తి చేయాలని

పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం

ప్రజాశక్తి-ఈపూరు

ప్రజాప్రతినిధులు, వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ పన్నులను నూరు శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు డిఎల్‌పిఒ సిహెచ్ జయకృష్ణ ఆదేశించారు. ఈ అంశమై కార్యదర్శులతో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 527 పంచాయతీల్లో రూ. 27.95 కోట్ల ఇంటి పన్ను వసూలుకు గాను రూ.12.05 కోట్లు వసూలు చేశామని, ఇంకా రూ.15.90 కోట్లు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు.

విలేకర్లతో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ జయకృష్ణ, పక్కన ఎంపిడిఒ ఉషాకిరణ్

పన్నేతర పన్నులైన చేపల చెరువులు, చిన్న పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలకు సంబంధించి రూ.27 కోట్లకు గాను 70 శాతం వసూలైనట్లు తెలిపారు. వచ్చేనెల 10వ తేదీ నాటికి నూరు శాతం పన్ను వసూలు కోసం అధికారులకు దిశానిర్దేశం చేశామన్నారు. పన్ను వసూలు తక్కువగా ఉన్న శావల్యాపురం, అచ్చంపేట, ఈపూరు మండలాలపై దృష్టి ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. వర్మి.. పొలానికి బలిమి.. నినాదంతో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లలో వర్మి కంపోస్టు తయారు చేస్తున్నామని, షెడ్ల వద్ద మొక్కలు పెంచాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంచాలని చెప్పారు. వీధిలైట్లు పగటిపూట వెలగకుండా స్విచ్‌లు ఏర్పాటు కోసం అధికారులను ఆదేశించామన్నారు. వేసవి నేపథ్యంలో అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటుకూ సూచనలు చేశామని తెలిపారు. సమావేశంలో ఎంపిడిఒ ఎ.ఉషాకిరణ్, వైసిపి నాయకులు ఎస్.బుచ్చయ్య పాల్గొన్నారు.

మహాప్రస్థానం పఠనం

సత్తెనపల్లిలో మాట్లాడుతున్న పి.మహేష్

ప్రజాశక్తి - నరసరావుపేట

రెండ్‌బుక్ డే సందర్భంగా సిపిఎం శ్రేణులు, ప్రజాసంఘాలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం 'మహాప్రస్థానా'న్ని పఠించారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో రెడ్‌బుక్ డేతోపాటు అంతర్జాతీయ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ నిరంతర పుస్తక పఠనం ద్వారా అమితమైన జ్ఞానాన్ని పొందొచ్చని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని అన్నారు. దేశచరిత్ర, ప్రపంచ విప్లవాలన్నింటినీ పరిశీలించిన శ్రీశ్రీ అనేక కవితలు రాశారని, వాటి ద్వారా ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని రగిల్చారని అన్నారు. అదే స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్ల్‌మార్క్స్, ఏంగెల్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళికను ఫిబ్రవరి 21నే వెలువరించారని గుర్తు చేశారు. సమ సమాజం కోసం కార్ల్‌మార్క్స్ వర్గ సిద్ధాంతాన్ని రూపొందిస్తే అదే ఆకాంక్షతో శ్రీశ్రీ తన కవితల ద్వారా సమాజాన్ని జాగృతం చేశారని అన్నారు. ప్రజల మధ్య కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న పాలకుల కుట్రలను తిప్పికొట్టడానికి శ్రీశ్రీ రచనలు ఎంతగానో దోహద పడతాయని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, షేక్ సిలార్ మసూద్, సీనియర్ నాయకులు ఎవికె.దుర్గారావు, ఆవాజ్ నాయకులు హుస్సేన్, పల్నాడు విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు షేక్ మస్తాన్‌వలి, బి.వెంకటేష్, ఆలీబాషా, జన విజ్ఞాన వేదిక నాయకులు సుభాష్ చంద్రబోస్, వెంకయ్య, ఐద్వా నాయకులు నాగమ్మ, ఫాతిమా, డివైఎఫ్ఐ నాయకులు సుభాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి : రెడ్ బుక్ డే స్ఫూర్తితో అభ్యుదయ, విప్లవకర పుస్తకాలు చదువుదాం.. సమాజాన్ని మార్చుదాం.. అని అని సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అన్నారు. స్థానిక పుతుంబాక భవన్లోలో జరిగిన రెడ్‌బుక్ డేలో ఆయన మాట్లాడుతూ మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం పుస్తకాన్ని చదివి వివరించారు. కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం చేయాల్సిన పోరాటాల వైపు ఉత్తేజితులను చేసి నడిపించేలా మహాప్రస్థానంలోని శ్రీశ్రీ కవితలు ఉంటాయని అన్నారు. వాటి అవసరం నేడు మరింతగా పెరిగిందని, అందుకే శ్రీశ్రీ వంటి రచయితల సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.ఉమశ్రీ, కె.శివదుర్గారావు, జి.రజని, అరుణ, హరిపోతురాజు, కె.జగన్మోహన్‌రావు, పి.సూర్యప్రకాశరావు, ఆర్.పురుషోత్తం, పి.ప్రభాకర్, జగన్నాథరావు పాల్గొన్నారు.

దాచేపల్లి, అమరావతిలో రెడ్‌బుక్‌డే

ప్రజాశక్తి - దాచేపల్లి : స్థానిక గ్రంథాలయం వద్ద మహాప్రస్థానం పుస్తక పఠనం చేశారు. బి.కృష్ణారెడ్డి, కె.రవికుమార్, మస్తాన్‌వలి, ఆంజనేయరాజు, కె.సాయి, లక్ష్మి నారాయణ, రామసైదులు, విక్రమ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి : భావితరాలకు శ్రీశ్రీ సాహిత్యం ఎంతో అవసరమని సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. స్థానిక తలం బ్రహ్మయ్య స్మారక భవనంలో రెడ్‌బుక్‌డే నిర్వహించి మహాప్రస్థానం పుస్తకాన్ని చదివారు. కార్యక్రమంలో జి.కోటేశ్వరరావు, రఫీ, వెంకటేశ్వరరాజు, పి.సుబ్బారావు, మొహుద్దీన్‌వలి, పి.సత్యనారాయణ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

26న యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ

కరపత్రాలను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులో ఉన్న కొత్త రఘురామయ్య కాలేజీ ప్రాంగణంలో ఈనెల26న నిర్వహించే యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం, మహాసభను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి పిలుపునిచ్చారు. ఈ మేరకు కరపత్రాలను స్థానిక స్టేషన్ రోడ్డులోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులు, వాటివల్ల తలెత్తే పరిణామాలపై ఉపాధ్యాయుల్లో యుటిఎఫ్ నిత్యం అవగాహన కల్పిస్తోందని చెప్పారు. ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారంతోపాటు విద్యా రంగ పరిరక్షణకూ పోరాడుతోందన్నారు. ఇటీవల నిర్వహించిన ఉద్యమాలపై సమీక్షించుకుని, భవిష్యత్ పోరాటాలపై చర్చ కోసం నిర్వహించే జిల్లా మహాసభ జయప్రదానికి అందరూ సహకరించాలని కోరారు. మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు, ఎస్‌టిఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు ఎ.నాగేశ్వరరావు హాజరవుతారని చెప్పారు. ఈ సందర్భంగా 'విద్యా సదస్సు - విద్యారంగ పరిణామాలు' అంశంపై చర్చించడంతో పాటు ఉపాధ్యాయ సమస్యలపై, పాఠశాలల విలీనం వల్ల మూతపడిన పాఠశాలలు, బదిలీలు, ప్రమోషన్ల గురించి చర్చ ఉంటుందని, అనంతరం ఆ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక ఉంటుందన్నారు. మహాసభలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్.మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎన్.సుందర్‌రావు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. కరపత్రం ఆవిష్కరణలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, సహాధ్యక్షులు ఎన్.సుందర్‌రావు, ఎ.భాగేశ్వరిదేవి, జిల్లా కార్యదర్శులు ఎం.మోహనరావు, కె.ఉషాసౌరిరాణి, ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ఎంఎ.గఫార్, వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రైతులు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

కుడికాల్వను పరిశీలించిన సాగర్ ప్రాజెక్టు ఏపీ సిఇ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ కుడికాల్వ ద్వారా విడుదలవుతున్న నీటిని రైతులు జాగ్రత్తగా వినియోగించుకోవాలని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏపీ సీఈ మురళీనాథ్‌రెడ్డి కోరారు. ఎస్‌ఇ వరలక్ష్మితో కలిసి కుడికాల్వను ఆయన మంగళవారం పరిశీలించారు. కాల్వపైనున్న టెలిమెట్రీ, గేజ్‌లను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 40 టీఎంసీల నీరే ఉందని, వీటిలో ఆంధ్రప్రదేశ్ 20 టీఎంసీలు, తెలంగాణా 20 టీఎంసీలు వాడుకోవాల్సి ఉందని చెప్పారు. ప్రాజెక్టు నీటిమట్టం 530 అడుగుల వరకు ఉంటేనే కుడి జలవిద్యుత్‌కేంద్రం ద్వారా కుడికాల్వకు నీటిని విడుదల చేసుకునే అవకాశం ఉందన్నారు. 535 అడుగుల కంటే తక్కువ ఉంటే హెడ్ రెగ్యులేటర్ ద్వారా మాత్రమే కుడికాల్వకు నీటి విడుదల ఉంటుందని చెప్పారు. హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేయాలంటే తెలంగాణా అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకుని రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

కళ్లముందే తవ్వుతున్నా..

యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ తరలింపు

పట్టించుకోని అధికారుల తీరుపై విమర్శలు

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల కేంద్రమైన బెల్లంకొండలో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా సాగుతోంది. ట్రక్కు మట్టి కోసం సామాన్యులు నానా అగచాట్లు పడుతుంటే అక్రమార్కులు మాత్రం ఎక్కడంటే అక్కడ తవ్వేసుకుంటున్నారు. బెల్లంకొండ నుండి క్రోసూరు వెళ్లే ప్రధాన రహదారి వెంట పొక్లెయినర్‌ను పెట్టి నాలుగైదు ట్రాక్టర్లతో పట్టపగలే తరలించుకుంటున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇక్కడి నుండి మట్టిని మాచాయపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్, నాగిరెడ్డిపాలెం తదితర గ్రామాలకు ఒక్కో ట్రక్కు గ్రావెల్‌ను రూ.700-1000కు విక్రయించుకుంటున్నారు. ఇందుకుగాను ఒక ప్రొక్లెయినర్, ఏడెనిమిది ట్రాక్టర్లను అక్రమార్కులు ఏర్పాటు చేసుకున్నారు. మూడ్రోజులుగా ఇదే తంతు నడుస్తోంది. రోజుకు సుమారు 50-70 ట్రక్కుల వరకూ గ్రావెల్‌ను తరలించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం అక్రమ క్వారీయింగ్ జరుగుతున్న ప్రదేశానికి సమీపంలోనే జగనన్న కాలనీ ప్లాట్లు ఉన్నాయి. అక్కడ ప్రదేశమంతా ఎగుడుదిగుడుగా ఉన్నా పట్టించుకున్న దిక్కులేదు. పైగా గ్రావెల్ తవ్వకం వల్ల గుంతలు ఏర్పడి భవిష్యత్‌లో ప్రమాదాలు ముంచుకొస్తాయేమోనని ఇక్కడి వారు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి అక్రమార్కులకు చెక్ పెట్టాలని కోరుతున్నారు.

గుంటూరు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ రెడ్‌బుక్‌డేలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, కవిత చదువుతున్న డొక్కా మాణిక్య వరప్రసాద్

మంగళగిరిలో రెడ్‌బుక్‌డే

సమసమాజాన్ని కాంక్షించిన శ్రీశ్రీ

కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమాజ మార్పునకు శ్రీ శ్రీ సాహిత్యాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్ అన్నారు. రెడ్ బుక్ డే సందర్భంగా మంగళవారం రాత్రి బ్రాడిపేటలోని గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రంలో సాహితీ స్రవంతి, ప్రజాశక్తి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో 'శ్రీశ్రీ మహాప్రస్థానం, సామాజిక దృక్పథం' అనే అశంపై చర్చా కార్యక్రమం ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు అద్యక్షతన నిర్వహించారు. పాపినేని శివశంకర్ మాట్లాడుతూ శ్రీశ్రీ సాహిత్యం ప్రజలను అభ్యుదయ మార్గం నుండి విప్లవ మార్గం వైపు పయనింప చేసిందన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన తన కలాన్ని, గళాన్ని ఎక్కు పెట్టారన్నారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ధారపోశాను అంటూ ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి కృషి చేయాలని సందేశమిచ్చారన్నారు. దుర్మార్గులు, పెట్టుబడి దారులు, ధనవంతులకు వ్యతిరేకంగా శ్రీశ్రీ సాహిత్యం సాగిందన్నారు. అపారమైన భాషా సంపద శ్రీశ్రీ సొంతం అన్నారు. ప్రపంచం ఎలా ఉంది? ఎలా ఉండాలి... ఎలా ఉండకూడదో అనే అంశాలపై మహాప్రస్తానం ద్వారా నూతన అధ్యాయాలను ఆవిష్కరించారని తెలిపారు. చందస్సును వచనంలోకి మార్చి వాడుక భాషలోకి తన సాహిత్యాన్ని పొందుపర్చారని అన్నారు. నూతన భాష, నూతన పదబందాలను తదనంతర కవులకు శ్రీశ్రీ ఇచ్చి పోయాడన్నారు. ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకాన్నికూడా శ్రీశ్రీ సమర్ధించడం ద్వారా పేదుల, బడుగు జీవులపై ఆయనకు ఉన్న సానుకూల దృక్పదాన్ని వ్యక్తపర్చారని తెలిపారు. సమాజం బాగు పడాలని, మరో ప్రపంచం ఆవిర్భవించాలని ఆకాక్షించారని అన్నారు. శ్రీశ్రీలో అంతర్జాతీయ దృష్టికోణం ఉందన్నారు. అత్యంత నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. అనంతరం చర్చా కార్యక్రమానికి వచ్చిన వారిచేత 'పదండి ముందుకు, పందండి త్రోసుకు పోదాం పోదాం పైపైకి " అనే కవితను సభికుల చేత చదివించారు. శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ శ్రీశ్రీ రచించిన మహప్రస్థానం, ఖడ్గసృష్టి గ్రంధాలు యువతను కార్యోమ్మఖులను చేశాయన్నారు. సామాజిక చైతన్యాన్ని రగిలించాయన్నారు. ఆయన సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు. శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్యంలో శారీరక శ్రమ పడే వారందరి జీవితాలపై రచనలు చేశారని అన్నారు. అణచివేతకు గురయ్యే ప్రజలందరూ ఏకం కావాలనే దృక్పథం వుందన్నారు. నేటి యువత శ్రీశ్రీ సాహిత్యాన్ని ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో జనచైతన్య వేదిక రాష్ట్ర అద్యక్షులు వి.లక్ష్మణరెడ్డి పాల్గొని శ్రీశ్రీ చేతివ్రాతతో రాసిన మహాప్రస్థానం ప్రతిని ల్కెబ్రరీకి బహుకరించారు. కార్యక్రమంలో గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, ప్రముఖ రచయిత గూడవల్లి నాగేశ్వరరావు, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు తాడికొండ నరసిహరావు, అవధానుల హరి, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు, బి.యస్.పి నాయకులు వాసు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బి.వీరాస్వామి, సిపియం జిల్లా నాయకులు వై.నేతాజి, కె.నళీనికాంత్, ఎన్.భావన్నారాయణ, నగర పురప్రముఖులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: ప్రస్తుతం ఉన్న వ్యవస్థ స్థానంలో కొత్త వ్యవస్థ నిర్మించడానికి మరో ప్రపంచం పునర్నిర్మించడానికి పోదాం పదండి ముందుకు అన్న శ్రీశ్రీ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అందరూ ముందుకు సాగాలని పలువురు వక్తలు కోరారు. రెడ్ బుక్స్ డే సందర్భంగా తాడేపల్లి పట్టణంలోని మేకా అమరారెడ్డి భవన్, ప్రకాష్‌నగర్‌లోని సిఐటియు కార్యాలయం, సుందరయ్యనగర్‌లోని లీలా సుందరయ్య కళా వేదిక, బత్తులరాజు భవన్‌లో రెడ్ బుక్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గంజి శ్రీనివాసరావు, బూరుగ వెంకటేశ్వర్లు, కె.ఉషారాణి, కొట్టె కరుణాకరరావు అధ్యక్షతన సభలు జరిగాయి. ఈ సభల్లో నాయకులు మాట్లాడుతూ 90 ఏళ్ల క్రితం రాసిన మహాకవి శ్రీశ్రీ రాసిన రచనలు నేటికి అజరామరంగా నిలిచాయని పేర్కొన్నారు. బాంబులు కాలుస్తున్నా మర ఫిరంగులు మోగుతున్నా చరసాలలు నిండుతున్నా విప్లవాలు జరుగుతున్నా ఇంకా అర్థం కాలేదా మీకు అని ఆనాడే శ్రీశ్రీ ప్రశ్నించిన విషయాన్ని వివరించారు. పాత పద్ధతులు, విశ్వాసాలు, ధర్మాలు అన్నీ కూలిపోతున్న సంగతిని గుర్తించాలని నీ ఆటలు ఇక సాగవని శ్రీశ్రీ గర్జించిన మాటల తూటాలు నేటికీ నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, ఎంఎల్ నరసింహారావు, జి.సుంకన్న, వి.శాస్త్రి, సుందర్య సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, ఎస్.ముత్యాలరావు, డి.భాస్కరరెడ్డి, తొట్టెంపూడి నాగేశ్వరరావు, దుర్గి కోదండరామయ్య, వై.భర్నబసు, ముగ్గురోడ్డు బాబు, ఫిరోజ్, డి.యోహాన్, ఎం.శ్రీనివాసరెడ్డి, సుందరయ్యనగర్‌లో కె.సుధ, కె.విజయలక్ష్మి, ఎ.కుమారి, వి.వసుంధర, జ్యోతి, భ్రమరాంబ, ఆర్‌వి రాఘవయ్య, భుజంగరావు, పి.రామంచంద్రరావు, ఎల్.సత్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి: అభ్యుదయ వాదులకు, దోపిడీ లేని సమాజానికి శ్రీశ్రీ మహాప్రస్థానం దిక్సూచని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పిల్లి వాసు అన్నారు. రెడ్ బుక్ పేరిట జరుగుతున్న శ్రీ శ్రీ మహాప్రస్థానం అధ్యయన కార్యక్రమం స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. తొలుత శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పించారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి కె.బాబుప్రసాద్ అద్యక్షతన జరిగిన కార్యరకమంలో శ్రీశ్రీ వచిన కవితలను పలువురు విశ్లేషించారు. సమావేశంలో సమాచార హక్కు చట్టం ఐక్యవేదిక రామిరెడి, చార్వాక ఆశ్రమం నిర్వాహకులు సుధాకర్, ఐక్యవేదిక జిల్లా నాయకులు శివకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, పి.జోనేష్, కె.రవికుమార్, ఎన్.రాజ్యలక్ష్మి, ఎం.వెంకటేశ్వర్లు పాఠ్గన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : సమాజం మార్పు కు అధ్యయనం ఒక సాధనమని సిపిఎం సీనయర్ నాయకులు జొన్న శివశంకర రావు అన్నారు. యం టి ఎం సి పరిధిలోని వడ్డేశ్వరం బైపాస్ లో గల కె.బి భవన్లో రెడ్ బుక్ డే కార్యక్రమం కెవిపిఎస్ గుంటూరు జిల్లా కన్వీనర్ నల్లపు కిషోర్ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ తాడేపల్లి రూరల్ కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం నాయకులు పల్లె కృష్ణ సంశోను, గుడిసె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం: ఫిరంగిపురం మండలం లోని పొనుగుపాడు గ్రామంలో రెడ్ బుక్ డే సందర్భంగా జడ్పీహెచ్ఎస్ స్కూల్లో బాలబాలికలకు వ్యాసరచన, శ్రీశ్రీ కవితల పోటీ నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు పెద్దిరాజు ఆలపించిన అభ్యుదయ గీతాలు దేశభక్తి గీతాలు బాలబాలికలను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల హెచ్ఎం పద్మావతి విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతులకు ఆర్థిక సహాయాన్ని కీర్తిశేషులు గుంటుపల్లి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కోటేశ్వరావు అందజేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి: మంగళగిరి పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో శ్రీ శ్రీ రచించిన మహాప్రస్థానంపై రెడ్ బుక్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి పి ప్రసాద్ అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య సాహితీ వేదిక కన్వీనర్ గోలి మధు మాట్లాడుతూ శ్రీ శ్రీ తెలుగు సాహిత్యంలో విప్లవ భావాలను వివరిస్తూ అనేక రచనలు చేశారని అన్నారు.

కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, గోలి సీతారామయ్య, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం బాలాజీ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్, కళాకారులు, కవి సందు పట్ల భూపతి, ఆకురాతి రత్నాకర్ రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ పట్టణ కార్యదర్శి వీసం వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : ప్రతి అంశాన్ని అధ్యయనం చేయడం సమాజ మార్పుకు సాధనమని, చదువుదాం.. సమాజాన్ని మారుద్దామని రిటైర్డ్ ఎంపిడీవో ఆర్ ఆదినారాయణ పిలుపు నిచ్చారు. రెడ్ బుక్ డే సందర్భంగా స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం రవి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం భాగ్యరాజు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, సుఖవేణి, పేరం బాబురావు, షేక్ జానీ, బుజ్జి, రేణుక, శివ పార్వతి, వీర్లంకమ్మ, శిరీష, జ్యోతి పాల్గొన్నారు.

దుగ్గిరాల : రెడ్ బుక్" డే "కార్యక్రమం వై. స్టాలిన్ అధ్యక్షుతన చిలువూరులో నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి బాలరాజు నాయకులు వి సాంబశివరావు యం. దుర్గ కె. జయపాల్ కె. మరియమ్మ యం. కోటేశ్వరరావు జె. చిననాయుడు ఆర్. పాప జి. బాలచంద్రుడు డి. శాంతకుమారి పాల్గొన్నారు

తాడేపల్లిలో

తుళ్లూరులో

వడ్డేశ్వరంలో

చిలువూరులో

తెనాలిలో

పొనుగుపాడులో

నామమాత్రంగా మెస్‌ఛార్జీలు పెంపు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-గుంటూరు

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా మెస్‌ఛార్జీలు పెంచిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కిరణ్, బాలాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3, 4 తరగతులకు రూ.1150లు, 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.1400లు, ఇంటర్ ఆపైన చదువుతున్న విద్యార్థులకు రూ.1600 ఎంచినట్టు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పోకిరి సినిమాలో బ్రహ్మానందం అర్ధ రూపాయి ఇచ్చి పండగ చేసుకోమన్నట్టుగా ప్రభుత్వ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. మెస్, కాస్మటిక్ చార్జీలు పెంచి ఐదేళ్లు అయ్యిందని, ఈకాలంలో నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్ రేట్లు అనేక రెట్లు పెరిగాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పెంపుదల ధరల దరిదాపుల్లో కూడా లేదన్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు ఏమాత్రం సరిపోవన్నారు. నెలకు కనీసం రూ.2500లు ఇవ్వాలన్నారు. అలాగే గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

బొడ్డు కమలయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

కడ వరకూ కమ్యూనిస్టు విలువలతో జీవించిన బొడ్డు కమలయ్య అందరికీ ఆదర్శమని సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం పొన్నూరులో బొడ్డు కమలయ్య 24వ వర్ధతి సభలో ఆయన స్తూపానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతు సాధారణ దళిత పేద కుటుంబంలో జన్మించిన కమలయ్య వామపక్ష ఉద్యమాలపట్ల ఆకర్షితుడై వ్యవసాయ కార్మికుల సమస్యలమీద ఉద్యమించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ పై నిషేధంలో ఉన్న సమయంలో కూడా అజ్ఞాత జీవితం గడుపుతు ఉద్యమాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నెలల పర్యంతం జైలు జీవితం అనుభవించినా మొక్కవోని దీక్షతో ప్రజలకోసం నిలబడిన బొడ్డుకమలయ్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవడమే ఆయనకు అర్పించే నివాళి అని లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రంమలో సిపిఎం పొన్నూరు సిపిఎం పొన్నూరు మండల కార్యదర్శి బోనిగల ప్రభుదాసు, నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు, సిహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ నేతలకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు : ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బండి శ్రీనివాసరావు, కె.వి.శివారెడ్డిని స్థానిక ఎపిఎన్‌జిఒ హోంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారుల సంఘం తరపున ఆత్మీయ సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి దేవాదాయ శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నరసింహబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేవాదాయ శాఖలో అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇతర శాఖల కంటే దేవాదాయ శాఖ ఉద్యోగుల విధి నిర్వహణ కత్తిమీద సామువంటిద న్నారు. దేవాదాయ శాఖ ఉద్యోగుల పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎఫ్ఆర్ఎస్ గురించి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఏదైనా ఇబ్బంది కలిగితే ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ బాధ్యత తీసుకుంటుందన్నారు. కె.వి.శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన డిఎలు, సరెండర్ లీవులు, జిపిఎఫ్ స్లిప్పులు తక్షణం విడుదల చేయాలని, లేనిపక్షంలో ఎపిజెఎసి కార్యాచరణ మేరకు ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, సిహెచ్.సతీష్‌కుమార్, దేవాదాయ శాఖ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.గారబాబు, జిల్లా అధ్యక్షులు వై.వి.కృష్ణారెడ్డి, గుంటూరు జోన్ దేవాదాయ శాక డిప్యూటీ కమిషనర్ ఈ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బెల్లంకొండ

ప్రభుత్వం రంగం, వ్యవసాయం పరిరక్షణతోపాటు కనీస వేతనాల సాధన కోసం ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జి.రవిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన బెల్లంకొండలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తోందని విమర్శించారు. ఇటీవల కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి మరోసారి తీరని అన్యాయం చేశారన్నారు. ప్రత్యేక హోదా, విభజన చట్టం హామీల అమలును విస్మరించిందని చెప్పారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని, కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌లను తెచ్చిందని వివరించారు. రైతులకు, ప్రజలకు ఇచ్చే రాయితీలను కుదిస్తూ కార్పొరేట్లకు మాత్రం రూ.14 లక్షల కోట్ల రునాలు రద్దు చేసిందని మండిపడ్డారు. ధరల పెరుగుదలతో అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ పుల్లారావు, అధ్యక్షుడు సైదియ్య, రైతు సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మోటారు వద్ద కంప తొలగింపు

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని తక్కెళ్లపాడులో వాటర్‌ప్లాంట్ ఎదురుగా ఉన్న పంచాయతీ మోటారు వద్ద పారిశుధ్యం, మరమ్మతులు చేపట్టారు. ఈ సమస్యపై వైసిపి గ్రామ కన్వీనర్ ఎం.నరసింహారావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా స్పందించిన ఆయన ఆ ప్రదేశంలో కంప చెట్లను తొలగింపజేశారు. మోటారుకు మరమ్మతులు చేయించారు. గ్రామంలో ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని, పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిటిసి బి.నరసింహారావు, నాయకులు పి.నరసింహారావు, విద్యుత్ హెల్పర్ శ్రీనివాస్‌రావు, రామసైదులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు చైర్మన్ పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో సమగ్రాభివృద్ధిని కొనసాగిస్తామని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానానికి చెందిన రథశాల, వీరభద్రస్వామి దేవాలయంలో కాంక్రీట్ పనులను మంగళవారం మున్సిపల్ ఎఇ జాన్‌శ్యాముల్, కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు.

రీ సర్వేలో వెనుకబడ్డ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

- అధికారులతో సమీక్షలో జెసి శ్యాంప్రసాద్
- యడ్లపాడు, నాదెండ్ల తహశీల్దార్ కార్యాలయాల్లో పరిశీలన
- సిబ్బందికి కిట్లు అందజేత

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా

సంక్షేమ పథకాల అమలు, భూ రీసర్వేపై ఆర్‌డిఒలు, తహశీల్దార్లతో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులో మంగళవారం సమీక్షించారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా చేపట్టిన భూరీసర్వేపై మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డులు, హద్దు రాళ్ల వేయడం, ప్రభుత్వ, ప్రైవేటు భూముల గుర్తింపు, భూ హక్కు పత్రాల పంపిణీ తదితర పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ముఖ ఆధారిత హాజరు రిజిస్ట్రేషన్స్‌ను సత్వరమే పూర్తి చేయాలని, ఇందులో వెనుకబడిన మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. 1902 కార్యక్రమం (జగనన్నకు చెబుదాం) ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఫిర్యాదుల నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వన్ టైమ్ ల్యాండ్ కన్వర్షన్ పథకానికి సంబంధించి వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకునేందుకు అర్జీదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. అత్యధిక పెండింగ్ ఉన్నఅర్బన్, రూరల్ మండలాల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రభుత్వ భూముల్లో వ్యవసాయ సాగు చేసుకుంటున్న వారి వినతి మేరకు అర్హత కలిగిన వారు చేసుకున్న ధరఖాస్తులను వెంటనే పరిశీలించి వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించి రెవెన్యూ అధికారుల ద్వారా నివేదికలను కలెక్టర్‌కు త్వరగా ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఒ వినాయకం, పులిచింతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు, సర్వేశాఖ ఏడీ నాగశేఖర్, కలెక్టరేట్ ఏఓ అనిల్ కుమార్, ఎస్ఒలు కుటుంబరావు, యశోద పాల్గొన్నారు.

యడ్లపాడులో కిట్‌ను అందిస్తున్న జెసి శ్యాంప్రసాద్

ప్రజాశక్తి - యడ్లపాడు, నాదెండ్ల

మండల కేంద్రమైన యడ్లపాడు, నాదెండ్లలోని తహశీల్ధార్ కార్యాలయాలను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ మంగళవారం సందర్శించారు. రికార్డులను, భూరీసర్వే పని తీరును పరిశీలించి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. వంకాయలపాడు విఆర్ఎ, సర్వేయర్‌తో మాట్లాడి రీసర్వేలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ, వాటిని ఆన్‌లైన్ చేయడంలో వారి పనితీరును ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం భూరీసర్వేలో అవసరమైన ప్రథమ చికిత్స కిట్, ఇతర 12 రకాల వస్తువులను అందించారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల, సంకురాత్రిపాడు, చందవరం పరిధిలోని బుక్కాపురం, కనపర్రు గ్రామాల్లో మొదటి విడతగా హద్దురాళ్లను వేయడం ప్రారంభించినట్లు జెసి చెప్పారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

భూముల రీ సర్వే పనులను జిల్లా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ శివశ్రీనివాస్ పరిశీలించారు. మండలంలోని చిన్నమక్కెనలో భూముల రీ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. పనులు పక్కాగా, పారదర్శకంగా ఉండాలని సిబ్బందికి చెప్పారు. మండల సర్వేయర్ మాధవి, విఆర్ఒ జాన్‌సైదా, శ్రీనివాసరావు, బాలస్వామి పాల్గొన్నారు.

సమస్యలపై విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల వినతి

ప్రజాశక్తి - నరసరావుపేట

తమ సమస్యలపై స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావుకు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని, పదేళ్లకుపైగా పని చేస్తున్న వారికి వేతనాల పెంపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ గతేడాది సిపిడిసి, సిఎండి, డిస్కం పరిధిలో ఇచ్చిన మెమో ప్రకారం పండుగ సెలవుల్లో విధులు నిర్వహించినందుకు గాను అదనంగా రోజుకు రూ.800 ఇవ్వాలన్నారు. ఈ విధానాన్ని డిస్కం పరిధిలో కొన్ని డివిజన్లలో అమలు చేయడం లేదని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బాషా, గోపి, కోటా నాయక్, బ్రహ్మం, గురవయ్య పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కోసం రాస్తారోకో

ప్రజాశక్తి - రొంపిచర్ల : హైవేపై ప్రమాదాలు వాటిల్లకుండా ఉండాలంటే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రమైన రొంపిచర్లలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద హైవేపై మంగళవారం రాస్తారోకో చేశారు. సిపిఐ నరసరావుపేట ఏరియా సహాయ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ నరసరావుపేట, చైన్నై, హైదరాబాద్, ఒంగోలు తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడ హైవే రోడ్డు క్రాస్‌గా ఉందని అన్నారు. దీని వల్ల వాహనాలు ఇక్కడకు వచ్చేటప్పుడు తరచుగా ప్రమాదములు జరుగుతున్నాయని చెప్పారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వచ్చి విరమింపజేశారు. నాయకులు ఆర్.అంజిరెడ్డి, సుబ్బరాజు, వెంకటేశ్వరరావు, హుస్సేన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చేసిన పనులకు నిధులు కేటాయింపు!

ప్రజాశక్తి - వినుకొండ

గతంలో చేసిన పనులకే తిరిగి తీర్మానం ఎజెండాలో చేర్చడం ఏమిటని 8వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ బ్రహ్మయ్య ప్రశ్నించారు. వినుకొండ మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. 109 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టగా కౌన్సిలర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ 8వ వార్డులో పైపులైనును 9 నెలల కిందట నిర్మించి బిల్లులు పెట్టారని, మళ్లీ దానికి నిధుల కేటాయింపు కోసం అజెండాలో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. దీంతో దీన్ని రద్దు చేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. మిగతా అంశాలను సమావేశం ఆమోదించింది.

కౌన్సిలర్ల ఆవేదన.. ?

ఎక్కడాలేని పద్ధతిని వినుకొండలో పెట్టారని అధికార పార్టీ కౌన్సిలర్లు ఆవేదనకు గురవుతున్నారు. ఇక్కడ 32 వార్డుల్లో 28 వార్డులకు వైసిపి వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే వార్డుల్లోని సమస్యలను సమావేశంలో ప్రస్తావించొద్దని తమ నాయకుని ఆదేశాలు వారికి ఇబ్బందిగా మారాయి. ప్రతి సమావేశానికి గంట ముందు చైర్మన్ కార్యాలయంలో 'ప్రీ కౌన్సిల్' పేరుతో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ల సమావేశం ఉంటుందని, ఏమున్నా అక్కడ చెప్పడం మినహా తర్వాత మాట్లాడ్డానికి లేకుండా పోయిందని అసంతృప్తిగా ఉన్నారు. పైగా ఇక్కడ సమస్యలు చెప్పినా పరిష్కారం కావడం లేదంటున్నారు. దీనికితోడు ప్రొటోకాల్ విషయంలోనూ కౌన్సిలర్లు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ప్రైవేటు స్థలాలకు, భూములకు సంబంధించి మున్సిపల్ సర్వే రిపోర్ట్ అని అనధికారికంగా ఒక ప్రక్రియను అమలుపరిచి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, కౌన్సిలర్లు ప్రీకౌన్సిల్‌లో ప్రశ్నించినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేయగా అధికారికి కొంతమంది కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం తలెత్తిందని సమాచారం.

పోస్టల్ NSC 3 బాండ్లు పోయినవి

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామ నివాసి డోరు నెం. 9-65రు శావల థామస్ కుమార్ తండ్రి చిన్న మరియదాసు గారి ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట నాక్తైంటు అయిన శావల థామస్‌కుమార్ తండ్రి చిన్న మరియుదాసు ది. 20.01.2023వ తేదీన పెదవడ్లపూడి తన ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనంపై సెంటర్‌కి జిరాక్స్ నిమిత్తం వెళ్తూ బండి ఆపి చూడగా తన బ్యాగ్‌లో గల ఎన్.ఎస్.సి. బాండ్లు 3 పోయినవి. అవి వరసగా

1.ఎన్.ఎస్.సి. నెం. 38డిడి47120, తేది., 13-04-2010 రు. 5,000/-లు
2.ఎన్.ఎస్.సి. నెం. 76ఇఇ955956, తేది., 13-04-2010 రు. 10,000/-లు
3.ఎన్.ఎస్.సి. నెం. 76ఇఇ855957, తేది., 13-04-2010 రు. 10,000/-లు

చుట్టు ప్రక్కల ఎంత వెదికినను దొరకలేదు. ఇరుగు పొరుగు వారిని కూడా విచారించితిని కాని ప్రయోజనం లేదు. సదరు ఎన్.ఎస్.సి. బాండ్లు ఎవరికైనా దొరికిన నాకు ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు. అట్లు కాకుండా ఏవరైనా ఏ విధమైన అన్యాక్రాంతములు చేసినచో వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడును.

మంగళగిరి
తేది. 20-02-2023

బుల్లా రమేష్ బాబు
అడ్వకేట్ అండ్ నోటరీ,
గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి.
5-517, రాజీవ్ సెంటర్, మంగళగిరి,
గుంటూరు జిల్లా. సెల్: 9394076578.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE (MACT) AT :: PEDDAPALLY

MV O.P. NO. 23 OF 2022

Between:
Mohd. Zhakheer Hussain and others ... Petitioners
AND
Thaneeru Malleshwari and others ... Respondents

To
Thaneeru Malleshwari, W/o, Veeranjaneyulu, Age:32 years, R/o, H.No. 15-13-57/A1, 4th Lane, RTC Colony, Near Sai baba Temple, Kothapet, Guntur, AP. (R1)

Take notice that the above named petitioners have filed a petition under Sec.166(1)(C) OF M.V. ACT claiming compensation of Rs.10,00,000/- on account of the death of Abida Qatun. The said OP is posted on **28-02-2023** for your appearance.

If no appearance is made on your behalf on the above date the matter will be heard and decided in your absence.

Date: 10-02-2023

//BY ORDER OF THE COURT//

C. SATYANARAYANA REDDY,
Counsel for the Petitioners
H.No.3-7-43, Seetharama Temple Street, Peddapalli - 505172.
Cell : 9849597113

మస్తాన్ సాహెబ్‌ను సత్కరిస్తున్న థియేటర్ కమిటీ

క్లారినెట్ విధ్వాంసుడు షేక్ మస్తాన్ సాహెబ్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో సోమవారం పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు, క్లారినెట్ విధ్వాంసుడు షేక్ మస్తాన్ సాహెబ్‌ను థియేటర్ కమిటీ సత్కరించారు. స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో నిర్వహిస్తున్న ఉత్సావాల్లో భాగంగా ఎన్టీఆర్ నటించిన పెళ్ళి చేసి చూడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిరోజూ ఓ కళాకారుడిని సత్కరిస్తున్న నేపథ్యంలో మస్తాన్ సాహెబ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పి.పోతురాజు, కె.ఏడుకొండలు, ఎం.కోటేశ్వరరావు, జె. నీలాంబరం, ఎస్.సాంబశివరావు, డాక్టర్ ఎ. మల్లేశ్వరరావు, ఇ.శ్రీనివాసరావు, డి.భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాదయాత్ర

ప్రజాశక్తి-తాడేపల్లి: రాజధానిలో భాగమైన ఉండవల్లి, పెనుమాకలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్‌కె సలీం మాట్లాడుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు సామ్యేలు, మండల అధ్యక్షులు పఠాన్ సుభాని, శ్రీరామ్మూర్తి, కృష్ణారావుచౌదరి, ఎం.కృష్ణయ్య, జి.సాంబశివరావు,అర్జున్, బాలు, శివాజీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

'అగ్నికుల క్షత్రియులకు తీవ్ర అన్యాయం'

ప్రజాశక్తి-తాడేపల్లి: రాష్ట్రంలోఅగ్నికుల క్షత్రియులకు తీవ్ర అన్యాయం జరుగు తుందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ, పల్లవ సేన రాష్ట్ర అధ్యక్షులు కొల్లేటి బాబూరావు, కార్యదర్శి విశ్వనాథ నాగసుందరం అన్నారు. మంగళవారం తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇచ్ఛాపురం తడ వరకు తీరం వెంబడి 40 లక్షల జనాభాతో పది నియోజకవర్గాల్లో ప్రత్యక్షంగా, 50 నియోజకవర్గాల్లో పరోక్షంగా తమ సామాజిక వర్గం ఉందని చెప్పారు. అందుకు తగినట్లు రాజ్యాంగ పదువుల్లో న్యాయం జరగడంలేదని వాపోయారు. ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎన్.నాగరాజు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎం.శివనాగరాజు, వి.అర్జునరావు, పి.నాగేంద్ర కుమార్, అశోక చక్రవర్తి, కె.నాగబాబు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్సీకి మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణరావుకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం పెదనందిపాడులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావును కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఫణిదం భువనేశ్వరి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు అందజేయాలని, మెనూ చార్జీలకు 20 రూపాయలు ఇవ్వాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డు ఇవ్వాలని, ప్రైవేటు సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించరాదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తదితర న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావులను కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కొరివి విజయలక్ష్మి, షేక్ షమీ, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పనే ధ్యేయం

ప్రజాశక్తి - మంగళగిరి

మత్స్యకారుల మెరుగైన ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే ఫిష్ ఆంధ్రా పథకాన్ని చేపట్టారని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్నంలోని కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో మంగళవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ఫిష్ ఆంధ్రా పథకం ద్వారా ఆక్వా ఉత్పత్తులను వినియోగదారులకు తక్కువ ధరకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దుకాణాలను ఏర్పాటు చేసే స్థాయిని బట్టి బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఫిష్ ఆంధ్రా పథకానికి దరఖాస్తు చేసుకున్న పలువురు మత్స్య కారులకు నగర పరిధి తెనాలి రోడ్డు రక్షిత మంచినీటి పథకం వద్ద, సీతానగరం కృష్ణానది సమీపంలో కంటైనర్ దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

ఏర్పాటు చేస్తున్నామన్నారు. దుకాణాలు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఫిష్ ఆంధ్రా పథకం ద్వారా పోషక విలువలు ఉన్న తాజా చేపలు, సముద్రపు ఉత్పత్తులను అందుబాటులో ఉంచే అవకాశం ఉందని, మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కావున ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ శారదా దేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి వివిఆర్ బాబు, ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారి ప్రసాద్, గ్రామ మత్స్య శాఖ సహాయకులు అనిల్, పుష్పాలత పాల్గొన్నారు.

విటోపియా-2023 వార్షికోత్సవాలు ప్రారంభం

క్రీడా , సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విట్ యూనివర్సిటీలో విటోపియా -2023 వార్షిక క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు మంగళవారం నుంచి మొదలయ్యాయి. యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ జి విశ్వనాథన్ వార్షిక క్రీడలు,సాస్కృతిక ఉత్సవాలను ప్రారంభించారు.దేశ వ్యాప్తంగా ప్రారంభించే ఉత్సవాల కంటే విటోపియా ప్రత్యేకమైంది.ఈ కార్యక్రమంలో అనేక మంది భారతీయ ప్రముఖులు ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నారు. క్రీడాకారిణి పివి సింధు, ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్,టాలీవుడ్ నటీనటులు, స్టాండ్-అప్ కమెడియన్‌లు పాల్గొననున్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను ఉమ్మడి వేదిక పైకి తీసుకువచ్చి వారి నైపుణ్యాలను ప్రదర్శించేందుకు,క్రీడల్లో రాణించేందుకు విటోపియా దోహదపడుతుందని అన్నారు. ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు 45 విశ్వవిద్యాలయాలు,కళాశాలల నుంచి 3 వేల మందికి పైగా విద్యార్థులు విట్ యూనివర్సిటీకి రావడం ఎంతో గర్వకారణమన్నారు..ఈ సందర్భంగా విటోపియా 2023 యాప్ ను కూడా ఛాన్సలర్ విశ్వనాధన్ ప్రారంభించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ముదిగంటి జగదీష్ చంద్ర,విటోపియా కన్వీనర్ డాక్టర్ సుధాకర్ ఇలాంగో,కో కన్వీనర్ శామ్యూల్ జాన్సన్,స్టూడెంట్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అనుపమ నంబూరు,ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆధునిక టెక్నాలజీలో క్లౌడ్ నైపుణ్యానికే ప్రాధాన్యం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆధునిక టెక్నాలజీలో క్లౌడ్ నైపుణ్యానికే అధిక ప్రాధాన్యత ఉందని అంతర్జాతీయ క్లౌడ్ సంస్థ ఎడబ్ల్యుఎస్ ప్రతినిధి ఆచార్య చిలకపాటి రాజా అన్నారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న బాలికలకు క్లౌడ్ టెక్నాలజీల గురించి అవగాహన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలోని ఆర్అండ్‌డి భవనంలో సోమ, మంగళవారాలలో రెండు రోజులపాటు నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగం సహకారంతో ఆమెజాన్ వెబ్ సర్వీసు ద్వారా స్కిల్ అభివృద్ధి విభాగం ప్రారంభించిన శిక్షణా సదస్సుకు స్కిల్ అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ అధ్యక్షత వహించగా, అంతర్జాతీయ క్లౌడ్ సంస్థ ఎడబ్ల్యుఎస్ ప్రతినిధి ఆచార్య చిలకపాటి రాజా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో డిమాండ్ ఉన్న క్లౌడ్ టెక్నాలజీ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా అధ్యాపకులకు, విద్యార్థులకు క్లౌడ్ నైపుణ్యం పెరుగుతుందన్నారు. నేటి ఆధునిక టెక్నాలజీ ప్రపంచంలో క్లౌడ్ కంప్యూటింగ్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు క్లౌడ్ నైపుణ్యం ఉన్నవారికే ఎక్కువ ప్రాధన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్,విశ్వవిద్యాలయ వైస్

సదస్సులో చిలకపాటి రాజాను సత్కరిస్తున్న జి.పార్థసారథి శర్మ తదితరులు

చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రో.చాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రామకష్ణ, సైన్స్ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం డాక్టర్ టి. పవన్ కుమార్, డాక్టర్ రూత్ రమ్య, డాక్టర్ శ్యామ్, డా. పి.రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-పెదనందిపాడు

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కె ఎస్ కెనడి పేర్కొన్నారు. పాఠశాలల వార్షిక తనిఖీలో భాగంగా కాకుమాను మండల విద్యాశాఖాధికారి కెఎఫ్.కెనడీ మంగళవారం రేటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఉదయం పాఠశాల అసెంబ్లీ నిర్వహణలో పాల్గొని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాలలో నిర్వహించే వివిధ రకాల రిజిష్టర్లు,రికార్డులు పరిశీలించారు.పాఠశాల మెరుగైన నిర్వహణకు తగు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలో పాఠశాల హెచ్‌ఎం రసూల్, ఉపాధ్యాయులు సద్గుణరావు, పూర్ణచంద్రరావు, శివశంకరరావు, సీఆర్‌పిలు సురేంద్ర, జమాయమ్మ, చలపతిరావు పాల్గొన్నారు

భవన నిర్మాణ కార్మికునికి నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మండలంలోని చిన్న కాకానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పోదిల విజయ్ కుమార్ (33) అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులు నివాళులర్పించారు.. 15 ఏళ్లుగా రాడ్ బిల్డింగ్ మేస్త్రి గా పని చేశారు. సంఘం నాయకులు ప్రత్తిపాటి మధు, కుక్కమళ్ళ ప్రకాష్, కుక్కమళ్ళ సాంబయ్య, పులి రమేష్, సిఐటియు నాయకులు పూర్ణయ్యలు విజయకుమార్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి: పట్టంలోని కెసి వర్క్స్ హైస్కూల్ విద్యార్థులకు స్టేషనరీ మెటీరియల్‌తో పాటు ప్రమఖ సేవాగుణ సంపన్నుడు ఊర మస్తానరావు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాధానోపాధాయుట గంగోత్రి సాయి మాట్లాడుతూ మస్తానరావు, శివరాజకుమారి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎందరికో ఆయన ఆకలి బాధలు తీర్చి అన్నార్తులకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్‌కు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

కృష్ణ, గుంటూరు జిల్లాల వైసిపి కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవిలో నియమించటం పట్ల వైసిపి ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం చిలకలూరిపేటలోని మర్రి రాజశేఖర్ స్వగృహంలో కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తొలుత మర్రి రాజశేఖర్‌కు దుశ్యాలువ, బొకేలతో ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు పక్షుల కేంద్రం చైర్మన్ పెరుమాళ్ళ అనిల్, వైసీపీ నాయకులు షేక్ కుద్దూస్, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ, షేక్ నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల, నగరాలలో

28 వరకు తాగునీటి సరఫరాకు అంతరాయం

పైప్‌లైన్ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో మెరుగైన త్రాగునీటి సరఫరా అందించేందుకు 800 డయాపైప్ లైన్ స్థానంలో 900 డయా పైప్‌లైన్‌కు మార్చే ప్రక్రియలో భాగంగా చేపట్టనున్న ఇంటర్ కనెక్షన్ పనుల వలన గోరంట్ల, నగరాలు ప్రాంతాలకు ఈ నెల 22 నుండి 28 వరకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ నగర్ రిజర్వాయర్ నుండి హెచ్.ఎల్.ఆర్.కు తాగునీరు సరఫరా ప్రస్తుతం 800 ఎం.ఎం.డయా పి.ఎస్.సి. పైప్ లైన్ ద్వారా జరుగుతుందని, దాని స్థానంలో 900 ఎం.ఎం.డయా పైప్ లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద పాత లైన్ నుండి కొత్త లైన్‌కు ఇంటర్ కనెక్షన్ పనులు 22వ తేదీ (బుధవారం) ఉదయం సరఫరా తర్వాత చేపట్టనున్నామన్నారు. దీనివలన గోరంట్ల, నగరాలులోని పలు ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని, తాగునీటి సరఫరా కోసం ప్రత్యేకంగా వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేశామన్నారు. ట్యాంకర్లు కావల్సినవారు 9849908397 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. అలాగే ఇంటర్ కనెక్షన్ పనుల వలన నెహ్రూ నగర్ నుండి సంజీవయ్య నగర్‌కు వెళ్లే వాహనాలు మూడు వంతెనల మీదుగా, రెడ్డిపాలెం నుండి వచ్చే వాహనాలు శారదా కాలనీ మెయిన్ రోడ్ మీదుగా వెళ్ళే విధంగా ట్రాఫిక్ మళ్ళించినట్లు చెప్పారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని, ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా చేపట్టిన పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనులకు నగర ప్రజలు సహకరించాలని కోరారు.

మాస్టర్ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలుండాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

భవనం ప్లాన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

నగరంలో నూతన బహుళ అంతస్తు నిర్మాణాలకు లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్.టి.పి.)లు తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలతోనే డి.పి.ఎం.ఎస్.లో అప్‌లోడ్ చేయాలని, లేకుంటే అనుమతుల జారీ నిలిపివేయటం జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ ఇన్నర్ రింగురోడ్డు, వికాస్ నగర్, శ్యామల నగర్ ప్రాంతాల్లో ఎన్.ఓ.సి.కి దరఖాస్తు చేసుకున్న భవనాలను లేజర్ మెజరింగ్ మెషిన్ ద్వారా కొలతలు పరిశీలించి పట్టణ ప్రణాళిక అధికారులకు తదుపరి అనుమతులపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ఎలైన్మెంట్ గానీ, మాస్టర్ ప్లాన్‌లో చేసిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు ఇవ్వబడవన్నారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగానే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని, లేని వాటిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సెట్‌బ్యాక్ పోర్షన్‌లో రోడ్డు వైడనింగ్ పోర్షన్‌లో ఎటువంటి నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా ఆక్యుపెన్సీ ఇవ్వడం జరగదన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్ట్ పిట్‌లు నామమాత్రం కాకుండా పక్కాగా పని చేసేలా కనెక్షన్ చేయాలని, సచివాలయ కార్యదర్శులు పక్కగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం గ్రీనరికి కేటాయింపు ఉండాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ మూర్తి, ఏ.సి.పి.లు అజయ్ కుమార్, బాబురావు, టి.పి.ఎస్.లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాన్‌టీచింగ్ స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ విడుదల

ఆచార్య నాగార్జున వర్సిటీ పాలకమండలి సమావేశంలో ఆమోదం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పాలకమండలి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు విసి పి. రాజశేఖర్ వివరించారు. వర్సిటీలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన నాన్ టీచింగ్ స్టాఫ్ రిటైర్డ్ బెనిఫిట్స్ బకాయిలను విడుదల చేసేందుకు పాలకమండలి ఆమోదం తెలిపింది. దీని ప్రకారం రూ. 3.8 కోట్లు విడుదలకు ఆమోదం లభించింది. అదేవిధంగా నూతన కోర్సులకు, సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సులను ఏర్పాటు చేయడానికి పాలకమండలి ఆమోదం తెలిపింది. ఇటీవల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేపట్టగా ఆ నియామకాలకు పాలకమండలి ఆమోదం లభించింది. కాగా నేడో.. రేపో అధికారిక ఉత్తర్వులు ఇవ్వనున్నారు. యూనివర్సిటీలు జిఎస్టీ కట్టాల లేదా అనే అంశం చర్చించారు. తమిళనాడులోని కొన్ని యూనివర్సిటీలు కోర్టును ఆశ్రయించగా అనుకూలంగా నిర్ణయం వచ్చిన నేపథ్యంలో నాగార్జున యూనివర్సిటీ ఏం చేయాలి అనేదానిపై చర్చించినట్లు సమాచారం.

కార్పొరేటర్ కృష్ణారెడ్డికి వైసిపి నివాళి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల మరణించిన కార్పొరేటర్ టి.కృష్ణారెడ్డికి మంగళవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో వైసిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. తమ పార్టీ ఒక మంచి నాయకుడ్నికోల్పోయిందని ఎమ్మెల్సీ డొక్కామాణిక్యవర ప్రసాద్ అన్నారు. రెడ్డిపాలెంలో కృష్ణారెడ్డి విగ్రహం ఏర్పాటు చేస్తామని అప్పిరెడ్డి తెలిపారు. ఒకటో డివిజన్‌లో పార్కునకు కృష్ణారెడ్డి పేరు పెడతామని మేయర్ కావటి మనోహర్‌నాయుడు అన్నారు. అంచెలంచెలుగా ఎదిగిన ఆదర్శనీయుడు కృష్ణారెడ్డిని ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా అన్నారు. ప్రజల కోసం పరితపించే తత్వం కృష్ణారెడ్డి సొంతం అని సభకు అధ్యక్షత వహించిన డిసిసిబి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) పేర్కొన్నారు. సభలో పలువురు ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని కష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, పార్టీ నేతలు నూరి ఫాతిమా, సత్యనారాయణరెడ్డి, ఈచంపాటి వెంకటకష్ణ(ఆచారి), గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, అంగడి శ్రీనివాసరావు, డాక్టర్ వై. షేక్, అత్తోట జోసఫ్ ఘన నివాళులు అర్పించారు.

ఆడబిడ్డ ప్రాధాన్యంపై పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-గుంటూరు

బహుమతి అందచేస్తున్న జెసి, డిఎంఅండ్‌హెచ్ఒ తదితరులు

ఆడబిడ్డ ప్రాధాన్యతపై వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజుకుమారి ఆమె ఛాంబర్‌లో బహుమతులు అందచేశారు. ప్రతీ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.10వేలు, రూ.5వేలు, రూ.3వేలు నగదు అందచేశారు. వ్యాసరచనలో ఎస్‌జెఆర్‌ఆర్‌ఎంసిహెచ్‌ఎస్, గుంటూరు విద్యార్థి డి.హేమమణికంఠ, కాకాని జెడ్పీహైస్కూల్ విద్యార్థి కె.కోమలి, ఎస్‌ఎంకెటిఎస్‌పికెహెచ్ జిహెచ్‌ఎస్, గుంటూరు విద్యార్థి షేక్.బిబి ఆయేషా గెలుపొందారు. అలాగే వక్తృత్వంలో ఎస్‌ఎంకెటిఎస్‌పికెహెచ్ జిహెచ్‌ఎస్ విద్యార్థిని మైరా రఫత్, కాకాని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి సిహెచ్.అను, ఈమని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ఎన్.యామిని గెలుపొందారు. చిత్రలేఖనంలో ఎస్‌ఎంకెటిఎస్‌పికెహెచ్ జిహెచ్‌ఎస్ విద్యార్థిని బి.సాహిత్య, నల్లపాడు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని యం.సాయిశివానీ, తాడేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని డి.మైథిలి గెలుపొందారు. ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, పిసిపిఎన్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ సిహెచ్.రత్న మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి చేనేత కార్మిక సంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి


ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న సంఘం నాయకులు

చేనేతకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించాలని ఎపి చేనేత కార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది చేనేత కార్మికులు, ఉపవృత్తులపై ఆధారపడి మరో రెండు లక్షల మంది ఉన్నారని, వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. చేనేతకు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో కేటాయించిన రూ.200కోట్లు నేతన్న నేస్తం లబ్ధిదారులకు సరిపోతాయన్నారు. చేనేత పరిశ్రమకు ఒక్క రూపాయి కూడా కేటాయింపులు లేవన్నారు. రాష్ట్రంలో ఉన్న చేనేత సహకార సంఘాలకు 2014 నుండి యారన్ సబ్సిడీ త్రిఫ్ట ఫండ్ రిబేటు, పావలా వడ్డీ వీటిలో దేనికి ఒక రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. పైగా జిఎస్టి పేరుతో కేంద్ర ప్రభుత్వం చేనేత పై వేసిన పన్ను 46శాతంగా ఉందని, దీనితో రంగులు, రసాయినాల ధరలు, పట్టు, శిల్స్ ధరలు భారీగా పెరిగాయన్నారు. సహ కార బ్యాంకుల్లో తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లించలేక సహ కార సంఘాలు దివాలా తీస్తున్నాయని వివరించారు. అందువలన 2023-24 బడ్జెట్ లోనైనా చేనేతకు రూ. 2వేల కోట్లు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. అదే విధంగా నేతన్న నేస్తం పథకం ప్రతి చేనేత కార్మికులకు, షెడ్డు కార్మికులకు అమలు చేయాలని, చేనేత కార్మికులకు మగ్గం షెడ్డుతో కూడిన ఇల్లు ప్రభుత్వమే నిర్మించి ఉచితంగా ఇవ్వాలని, చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టం కచ్చితంగా అమలు జరపాలని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి చేనేత కార్మికునికి 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని, ముఖ్యమంత్రి పాదయాత్రలు ఇచ్చిన హామీ ప్రకారం 45 సంవత్సరాలకే చేనేతలకు పెన్షన్ ఇవ్వాలని, చేనేత పై జిఎస్టి పూర్తిగా రద్దు చేయాలని విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఎం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డోకుపర్తి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు జె. శివ భవన్ నారాయణ, ఎస్ నరసింహారావు పాల్గొన్నారు.

రేపటితో ఎడ్‌సెట్ వెబ్ ఆప్షన్లకు ఆఖరు

ప్రజాశక్తి-గుంటూరు

ఎడ్‌సెట్-2022 అడ్మిషన్ల ప్రక్రియలో వెబ్ ఆప్షన్ల ద్వారా కళాశాలలను ఎంచుకోవటానికి ఫిబ్రవరి 23 చివరి తేదీ అని ఏఎల్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాదాసు ఎస్తేరు సునీల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌లో ఏఎల్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, గుంటూరు (ఎయిడెడ్) కాలేజికి సంబంధించిన కోడ్ 'ఏఎల్‌సిజి'గా ఉంటుందన్నారు. కావున ఎడ్‌సెట్‌లో అర్హత పొంది, ఏఎల్ కాలేజిలో చేరదలుచుకున్న వారు కోడ్‌ను నమోదు చేయాలని సూచించారు. ఇంతకు ముందు ఇతర కాలేజిలను ఎంపిక చేసుకున్న వారు ఈనెల 24న తిరిగి మళ్లీ ఎంపిక చేసుకోవటానికి అవకాశం కల్పించారన్నారు.

విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ, ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ తాజ్‌కు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలియజేశారు. మహమ్మద్ తాజ్ ' డిజైన్, సిములేషన్ అండ్ ఫ్యాబ్రికేషన్ ఆఫ్ హైసెన్సిటివిటీ మల్టీడైరక్షనల్ ఇనెర్షియల్ సెన్సార్' అనే అంశంపై పరిశోధన చేశారన్నారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగాధిపతి, ప్రొఫెసర్ టి.పిచ్చయ్య గైడ్‌గా, డాక్టర్ ఎన్‌వీఆర్ విక్రమ్ కో-గైడ్‌గాను వ్యవహరించారని తెలిపారు. పీహెచ్‌డీ పట్టా పొందిన మహమ్మద్ తాజ్‌ను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

బాలల రక్షణ చట్టాలపై ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న రవిచంద్ర

బాలల రక్షణకై చట్టబద్ధంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ విభాగాల అధికారులకు ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో రెండ్రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ మంగళవారం ముగిసింది. ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంఆ రవిచంద్ర మాట్లాడుతూ బాలల రక్షణ చట్టాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు అందించేందుకు రాష్ట్ర మహిళాభి వద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంక్షేమ సమితులకు, జువనలరీ జస్టిస్ సభ్యులకు, జిల్లాలోని చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లకు రెండు రోజులు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. బాలల రక్షణ చట్టం ద్వారా బాలలకు సంరక్షణ, సహాయం అందించేందుకు ఉన్న విధి విధానాలు, మార్గదర్శకాలు, వాటిని సక్రమంగా అమలు పరచాల్సిన చర్యలపై బాలల రక్షణ చట్టాలు అమలుపై అవగాహన కల్పించారు. బాలల రక్షణకై ఉద్దేశించిన చట్టాలు, విధివిధానాలు, నిర్దేశకాల అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, తదితర అంశాలపై అధికారులకు శిక్షణ కార్యక్రమంలో మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఏ.శిరి వివరించారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తిసంభాల్, సామర్థ్య గురించి చర్చించారు. అలాగే అనుబంధ పోషకాహార పంపిణి అమలు తీరును, ప్రీ స్కూల్ నిర్వహణ, వివిధ మొబైల్ యాప్స్ గురుంచి చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని జిల్లా బాలల పరిరక్షణా విభాగ అధికారులు, వన్ స్టాప్ కేంద్రాల సిబ్బంది, సిడిపిఓలు అందరు మెరుగైన సేవలు అందించడానికి ఎప్పుడూ సంసిద్ధంగా ఉండాలన్నారు.